# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 134 మంగళవారం 11 జులై 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# హిమాచల్ ప్రదేశ్‌లో వరద విధ్వంసం

**వర్షాలు వళ్ళ ఇప్పటివరకు 28 మంది మృతి**

**భారీ వర్షాల కారణంగా వరదల్లో**

**కొట్టుకుపోయిన అనేక కార్లు**

**24 గంటలు భారీ వర్షాలు..ప్రజలంతా**

**ఇళ్లలోనే ఉండాలి**

**ఈటానగర్ జూలై 10**

ఎడతెరిపి లేని వర్షాలు హిమాచల్ ప్రదేశ్‌లో విధ్వంసం సృష్టించాయి. ప్రధాన నదులన్నీ ఉప్పొంగడంతో వరద బీభత్సం సృష్టిస్తోంది. కొండచరియలు విరిగిపడి ఇళ్లు ధ్వంసమై ఐదుగురు మృతి చెందారు. వరద బీభిత్సం, కొండచరియలు విరిగిపడటం వల్ల సంభవించిన విధ్వంసం సృష్టించాయి. కులు జిల్లాలోని కసోల్ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదల్లో అనేక కార్లు కొట్టుకుపోయాయి.భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకూతలం అవుతోంది. భారీ వర్షాల కారణంగా వరద ముంచెత్తెడంతో ఇప్పటికే భారీ నష్టం వాటిల్లింది. రానున్న 24 గంటలపాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. స్వయంగా ఆ రాష్ట్ర సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు మాట్లాడుతూ రానున్న 24



02



## సైకోలు జాత్యహంకారపు , కులాహంకారపు ఆలోచనలు చేస్తారు

**న్యూఢిల్లీ జూలై 10**

సైకో తరహా విధ్వంసంపై మాజీ సీజేఐ ఎన్వీ రమణ చురకలంటించారు. తానా సభలో ఎన్వీ రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. సైకో తరహా విధ్వంసం పై జాగ్రత్తగా ఉండాలంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. మానసిక స్థిమితం లేని వారే (సైకోలు) జాత్యహంకారపు , కులాహంకారపు ఆలోచనలు చేస్తారని వ్యాప్తిలోకి తెస్తారని అన్నారు. సైకోలే విచ్ఛిన్నాన్ని, విధ్వంసాన్ని కోరుకుంటారన్నారు. కాలచక్రాన్ని వెనక్కి తిప్పాలనుకుంటారని దుయ్యబట్టారు. "నేను.. నా కుటుంబం" తప్ప వారికింకేమీ పట్టవని.. కానీ చేసేదంతా సమాజం కోసమే అని నమ్మబలుకుతారన్నారు. ఇంత చదువులు చదివి, ఇంతింత అనుభవం గడించిన తర్వాత కూడా ఇలాంటి ప్రచారాన్ని నమ్మి వినాశానికి ఊతమిస్తున్నామంటే రాబోయే తరాలు

02

## కొప్పర్తిలో సీఎం వైయస్ జగన్ పర్యటన



02

## పవన్ కళ్యాణ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

**విజయవాడ**

పవన్ వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్‌లో పెను సంచలనంగా మారుతున్నాయి. వాలంటీర్ల ఫిర్యాదుతో మహిళా కమిషన్ ఆయనకు నోటీసులు జారీ చేసింది.ఏపీలో వాలంటీర్ వ్యవస్థ అసాంఘి శక్తులకు పాల్పడుతోందని పవన్ చేసిన వ్యాఖ్యలపై ఏపీలోని వాలంటీర్ సంఘాలు తప్పుబడుతున్నాయి. దీనిపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నాయి. స్థానిక పోలీస్ స్టేషన్‌లలో కూడా ఫిర్యాదు చేస్తున్నాయి. అన్ని సచివాలయాల వద్ద ఆందోళనలు చేపట్టాలని ఏపీ వాలంటీర్ సంఘాలు నిర్ణయించాయి. వైఎస్ఆర్‌సీపీ



కూడా దీనిపై సీరియస్‌గా ఆలోచిస్తోంది. పవన్ వ్యాఖ్యలపై ఎలా ముందుకు వెళ్లాలనే అంశం పై మంతనాలు జరుపుతున్నారు. చట్టపరంగా సవాల్ చేసేందుకు సిద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. కడుపు

02

## ఏపీఐఐసీ ఎండీకి జైలు శిక్ష




02

**అమరావతి:**

కోర్టు ధిక్కరణ కేసులో ఐఏఎస్ అధికారి ప్రవీణ్ కుమార్‌కు హైకోర్టు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. ప్రవీణ్ కమార్ ప్రస్తుతం ఏపీఐఐసీ ఎండీగా ఉన్నారు. గతంలో విశాఖపట్నం కలెక్టర్‌గా ఉన్న సమయంలో కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని కోర్టు ధిక్కరణ కేసు నమోదైంది. భీములపట్నం మండలంలోని కాపులప్పాడ గ్రామం పరిధిలో ఏడు ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేసి.. నిషేధిత భూముల జాబితాలో చేర్చారని అభియోగాలున్నాయి. ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని 2017లో హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు

## ఘాట్ రోడ్లలో ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- 100% నిఘా పెంచాలి**

**టీటీడీ ఈఓ ఏవి. ధర్మారెడ్డి**

**తిరుమల**

తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల భద్రత దృష్ట్యా ఘాట్ రోడ్లలో ప్రమాదాల నివారణకు కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేసి, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈఓ ఏవి. ధర్మారెడ్డి కలిసి అధికారులను ఆదేశించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో జేఈవో వీరబ్రహ్మంతో కలిసి విజిలెన్స్, పోలీస్, వైద్య ఆర్టీసీ, ఫారెస్ట్, స్విమ్స్, బర్డ్, శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి అధికారులతో ఈవో సమిక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, రెండు ఘాట్ రోడ్లలో ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీతో ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యాచరణ



ప్రణాళికలు రూపొందించాలని సివిఎస్ఓ నరసింహ కిషోర్ ను ఆదేశించారు. ఘాట్ రోడ్లలో ప్రమాదాలు జరిగినప్పుడు విజిలెన్స్ సిబ్బంది స్విమ్స్, బర్డ్, శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. తద్వారా ఈ ఆసుపత్రులలో ఎటువంటి ఆలస్యం లేకుండా క్షతగాత్రులకు చికిత్స చేయడానికి ఒక యాక్షన్ టీమ్ సిద్ధంగా ఉంటుందన్నారు. స్విమ్స్ వద్ద పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలన్నారు. ఘాట్ రోడ్లలో ప్రమాదకరమైన అవ్వచారికోన, కపిలతీర్థం పైభాగంలో మాల్వాడి గుండం వద్ద రోలర్ పోస్టర్ బ్యారియర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఘాట్ రోడ్లలో ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి

02



02

## 26 రఫేల్, 3 సబ్‌మెరైన్లు.. ఫ్రాన్స్‌తో రూ.90వేల కోట్ల డీల్..?

**న్యూఢిల్లీ:**

భారత నౌకాదళంలోకి అత్యాధునిక రఫేల్ యుద్ధవిమానాలను చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఫ్రాన్స్ నుంచి 26 రఫేల్ విమానాలతోపాటు మూడు స్కార్పెన్ తరగతికి చెందిన జలాంతర్గాముల కొనుగోలుకు సిద్ధమవుతోంది. వీటికి సంబంధించి రక్షణ బలగాలు ఇప్పటికే సదరు శాఖకు ప్రతిపాదనలు

# సైకోలు జాత్యహంకారపు , కులాహంకారపు ఆలోచనలు చేస్తారు

(మొదటిపేజీ తరువాయి)

మనల్ని క్షమించవని జస్టిస్ చెప్పుకొచ్చారు. చరిత్ర నుంచి గుణపాఠాలు నేర్చుకోలేని చరిత్ర హీనులుగా మిగిలిపోతామని గుర్తుంచుకోండి అని అన్నారు. ఇంగ్లీషు భాష సర్వరోగ నివారిణి అని నమ్మించే ప్రయత్నాలు పదే పదే జరుగుతూనే ఉంటాయన్నారు. మన వెనుకబాటుతనానికి తెలుగే కారణమని చెప్పే వారూ ఉంటారని.. అంతకు మించిన అసత్యం ఇంకొకటుండదని విమర్శించారు. దార్శనికుడైన నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం కారణంగా అమెరికాలో ఆంధ్రులకు అవకాశాలు ఒక్కసారిగా పెరిగాయని చెప్పుకొచ్చారు. ప్రతిభావంతులైన తెలుగు యువతీ, యువకులు ఆ అవకాశాలను అందిపుచ్చుకున్నారని తెలిపారు. ఎందరికో చేయూతనిచ్చారని.. సంపద పెరిగిందని... సంపాదన పెరిగిందని.. వసతులు పెరిగాయన్నారు. స్వదేశంలో తల్లి దండ్రులు, బంధుమిత్రుల జీవన ప్రమాణాలు కూడా పెంచగలిగారని తెలిపారు. ఎన్టీఆర్‌కు భారతరత్న వచ్చేంత వరకు తెలుగువారంతా విశ్రమించకూడదు అంటూ తానా సభల్లో జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు.

# కొప్పర్తిలో సీఎం వైయస్ జగన్ పర్యటన

**ఆల్ డిక్సన్ యూనిట్ ప్రారంభించిన ముఖ్యమంత్రి**

వైయస్ఆర్ జిల్లా: ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్ఆర్ జిల్లా కొప్పర్తిలో పర్యటించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవాడ పరిశీలన, అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించారు. వైయస్ఆర్ ఈఎంసీ క్లస్టర్‌లో ఆల్ డిక్సన్ యూనిట్‌తోపాటు పలు పారిశ్రామిక యూనిట్లను సీఎం వైయస్ జగన్ ప్రారంభించారు. ఆల్ డిక్సన్ సి.పి ప్లస్ యూనిట్ లో 2 నుంచి 3 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. చైనా తర్వాత ప్రపంచ వ్యాప్తంగా మూడవ అతిపెద్ద యూనిట్ కొప్పర్తిలో ఏర్పాటు కానుంది. సీఎం వెంట సీఎస్ జవహర్ రెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ అవినాష్ రెడ్డి ఉన్నారు.

కాగా, కడప నగరంలో రూ.871.77కోట్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా రూ.1.37 కోట్లతో పూర్తయిన రాజీవ్ పార్కు అభివృద్ధి పనులను, రూ. 5.61 కోట్లతో పూర్తయిన రాజీవ్ మార్గ్ అభివృద్ధి పనులను సీఎం వైయస్ జగన్ ప్రారంభించారు.

# పవన్ కళ్యాణ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

మంటతో వాలంటీర్లపై పవన్ నీచ వ్యాఖ్యలు అంటూ వైఎస్ఆర్‌సీపీ అఫిషియల్ పేజ్‌లో కూడా కామెంట్స్ చేశారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం జగన్ ప్రభుత్వంలో సాధ్యమైందని తెలిపింది వైసీపీ. దాంతో జీర్ణించుకోలేకపోతున్న పవన్.. ప్రభుత్వం, ప్రజలకి మధ్య వారధిలా ఉన్న వాలంటీర్లపై నీచ వ్యాఖ్యలు చేశారని మండిపడింది. ఈయన కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలుపొందలేదని... కానీ కేంద్ర నిఘా వర్గాలు తనకి చెప్పాయంటూ నెపం కేంద్రంపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

పవన్ చేసిన కామెంట్స్‌పై వైఎస్ఆర్‌సీపీ కౌంటర్ ప్రచారం కూడా రెడీ చేసింది. పార్టీ నేతలతో కౌంటర్ అటాక్ చేయడమే కాకుండా వాలంటీర్లతో కూడా విమర్శలు చేయిస్తోంది. వాటిని సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్లు చేయిస్తోంది.మంత్రులు కూడా మీడియాతో మాట్లాడుతూ పవన్‌పై తీవ్ర పదజాలంతో విమర్శలు చేస్తున్నారు. ఉదయం మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ... తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఏపీలో అమ్మాయిలు పవన్ కల్యాణ్ అంటేనే భయపడుతున్నారని ఆరోపించారు.

# ఏపీఐఐసీ ఎండీకి జైలు శిక్ష

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. పిటిషన్‌పై ఇవాళ ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ప్రవీణ్ కుమార్‌కు రెండు వారాల జైలుశిక్ష, రూ.25 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఆ వెంటనే తీర్పు అమలును నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## 26 రఫేల్, 3 సబ్‌మెరైన్లు ఫ్రాన్స్‌తో రూ.90వేల కోట్ల డీల్..?

(మొదటిపేజీ తరువాయి)

పంపినట్లు తెలిసింది. అయితే ఈ వారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఇందుకు సంబంధించిన ఒప్పంద ప్రకటన వెలువడనున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. జులై 13, 14 తేదీల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్‌లో పర్యటించనున్నారు.

ప్రతిపాదనల ప్రకారం.. 22 సింగిల్ సీటర్ రఫేల్ మెరైన్ విమానాలతోపాటు నాలుగు శిక్షణా విమానాలు భారత నౌకాదళానికి అందనున్నాయి. ఈ ఒప్పందం విలువ రూ.90వేల కోట్లుగా ఉండవచ్చని అంచనా. కచ్చితమైన విలువ మాత్రం ఒప్పందం పూర్తైన తర్వాతే తెలియనుంది. అయితే, గతంలో 36 రఫేల్ యుద్ధ విమానాలు కొనుగోలు సమయంలో అనుసరించిన విధంగా.. ఒప్పందంపై చర్చల కోసం సంయుక్త బృందాన్ని భారత్, ఫ్రాన్స్‌లు ఏర్పాటు చేయనున్నాయని తెలుస్తోంది. ఈ కొనుగోలు ప్రతిపాదనలపై ఇప్పటికే రక్షణశాఖ ఉన్నతాధికారులు చర్చించారని.. మరికొన్ని రోజుల్లోనే రక్షణ పరికరాల కొనుగోలు మండలి ఆమోదం పొందనున్నట్లు సమాచారం.

# మహిళల నిరసన

**విశాఖపట్నం**

మహిళల రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అనేక చట్టాలు తీసుకొస్తున్న ప్పటికీ మహిళలపై జరుగుతున్న దారుణాలు ఆగడం లేదని మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా యి. విశాఖలోనీ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మర్రిపాలెం 104 ఏరియా బాపూజీ నగర్ లో బాలికపై అత్యాచారం చేసిన ఘటనపై మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఐద్వా విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా విశాఖ జిల్లా అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు అనిపిస్తుంది అని అన్నారు. విశాఖ లో బాలిక పై జరిగిన ఘటన తీవ్ర దిగ్భ్రాం తి కలుగ జేస్తుందని అన్నారు. ప్రధాని మోడీ బెటి బచావో అంటున్నారు. కానీ దేశంలో భేటీకి రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభు త్వం మహిళల రక్షణ కై కమిషన్ ఏర్పాటు చేసి, నిధులు కేటాయించి, నిందులని కఠినంగా శిక్షించాలని డి మాండ్ చేశారు. ఈనెల 28న మహి ళల ప్రజాపోరు జాత ఐదు ఆధ్వర్యం లో నిర్వహించడం జరుగుతుంద న్నారు. రాష్ట్రంలోని బాధితులైన మహిళలను ఈ జాత ద్వారా పరామర్శించడం జరుగుతుందని తెలియజేశారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో వరద విధ్వంసం

(మొదటిపేజీ తరువాయి)



గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని కోరారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ ఇళ్ల నుంచి బయటికి రావద్దని సూచించారు. అలాగే మూడు హెల్ప్ లైన్ నంబర్లను కూడా ప్రకటించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 1100, 1070, 1077 నంబర్లకు ఫోన్ చేయాలాని తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజలంతా ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటివరకు హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్, ఉనా జిల్లాలో అత్యధికంగా 17 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత ముడిలో 12 సెంటీ మీటర్లు, సిమ్లాలో 9 సెంటీ మీటర్లు, ధర్మశాలలో 9 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది.మరోవైపు భారీ వర్షాలతో ఉత్తర భారతదేశం వణికిపోతోంది. కొండచరియలు విరిగిపడటం, వరద బీభత్సంతో భారీ నష్టం సంభవించింది. ఇప్పటివరకు 28 మంది మృతిచెందినట్లు అధికారులు చెబుతున్నారు. జమ్మూకశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్‌లలో మరికొన్ని రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీచేశారు. 1982 తర్వాత ఢిల్లీలో జూలైలో అత్యధిక వర్షపాతం నమోదు కావడం ఇదే తొలిసారి. యమునా నది నీటి మట్టం పెరిగే అవకాశం ఉందని, ప్రజలు అప్రతమ్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. భారీ వర్షాల కారణంగా ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ఎన్‌సిఆర్‌లలో పాఠశాలలు మూసివేశారు.హిమాచల్ ప్రదేశ్‌లో భారీవర్షాల కారణంగా నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వికాస్‌నగర్ సమీపంలో హిమాచల్ ప్రదేశ్ రోడ్‌వేస్ బస్సు వరదల్లో చిక్కుకుపోయింది. స్థానికుల సాయంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. బస్సు వరద కాలువలో చిక్కుపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఘాట్ రోడ్లలో ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

100% నిఘా పెంచి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం అలిపిరి సమీపంలో పార్కింగ్ ప్రదేశాన్ని గుర్తించి వాహనాల పార్కింగ్, డ్రైవర్లను అందుబాటులో ఉంచేందుకు, తిరుమలలో ఫ్రీ పెయిడ్ టాక్సీ సేవలను అందించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్లలో ప్రమాదాలకు గురయ్యే వాహనాలను గుర్తించి రాకపోకలను నిషేధించడంతోపాటు, ఘాట్ రోడ్లలో నిఘా కోసం టీటీడీ సెక్యూరిటీ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా తిరుమలలోని వివిధ ప్రాంతాలకు భక్తులను చేరవేసే ధర్మ రథాలను రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో తిప్పాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్సులలో తిరుమలలో భక్తులు చేయవలసినవి, చేయకూడనివి రికార్డు చేసి ఆడియో సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం అలిపిరి, జీఎన్ సి టోల్ గేట్లు తెరిచే సమయంలో ఆర్టీసీ అధికారి పర్యవేక్షణలో బస్సులు అధిక వేగం పోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు ఘాట్ రోడ్లలో భద్రత దృష్ట్యా రెండు బస్సుల మధ్య నిర్దిష్ట దూరం ఉండేలా డ్రైవర్లకు మార్గనిర్దేశం చేయాలన్నారు. తిరుమల వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి శ్రీవారి ఆలయం, రెండు ఘాట్ రోడ్లు, రెండు నడక మార్గాలలో నిఘాను మరింత పెంచాలని ఆదేశించారు.

# సమస్యల పరిష్కారం వేదికగా గడపగడప కార్యక్రమం

**సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి**

**ఎమ్మెల్యే ఆర్థర్**

**నందికొట్కూరు**



ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం చూపడానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టామని స్థానిక ఎమ్మెల్యే ఆర్థర్ పేర్కొన్నారు. సోమవారం నందికొట్కూరు మండల పరిధిలోని నాగటూరు గ్రామంలో సర్పంచు చెవుల సుజాత సింగిల్ విండో చైర్మన్ హుస్సేనయ్య ఆధ్వర్యంలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్థర్. మాట్లాడుతూ ప్రస్తుతం మనం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలన్నారు.పార్టీలకు అతీతంగా పేదవారైతే చాలు అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని వారు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని ఆప్యాయంగా ప్రజల్ని ఎమ్మెల్యే అడుగుతూ ముందడుగు వేస్తున్నారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు సీసీ రోడ్లు డ్రైనేజీలు లేకపోవడంతో చిన్నపాటి వర్షం వచ్చిందంటే ఇళ్లలోకి నీరు చేరుతున్నాయని వారు ఎమ్మెల్యేకు తెలియజేశారు.వార్డులో ఇప్పటికే డ్రైనేజీ కార్యక్రమాలు జరుగుతున్నాయని నిర్మాణం పూర్తి అయిన వెంటనే సిసి రోడ్లు కూడా తప్పక వేయిస్తామని తెలిపారు. అంతేకాకుండా సాంకేతిక తప్పిదాల కారణంగా ఇంటి పట్టాలు, పెన్షన్లు రావడం లేదని చెప్పడంతో సచివాలయ సిబ్బంది, హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని వారు ఆదేశించడం జరిగింది. అదేవిధంగా వైయస్సార్ ఆసరా పథకం ద్వారా ప్రతి సంవత్సరం డ్వాక్రా అక్కాచెల్లెళ్లకు ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబము అభివృద్ధి బాటలో నడవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని వారు తెలిపారు. కౌన్సిలర్ జాకీర్. కొణిదెల సర్పంచ్ కొంగర నవీన్ ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనిజ బుష్ గౌడు ఎస్సీ సెల్ అధ్యక్షులు రమణ తాసిల్దార్ రాజశేఖర్ బాబు. ఎంపీడీవో శోభారాణి ఆర్డబ్ల్యూఏఈ మాధురి ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ పి ఆర్ ఏఈ ప్రతాపరెడ్డి ఏపీవో అలివేలు మంగమ్మ విద్యుత్ శాఖ ఏఈ రామ్ నాయక్ హౌసింగ్ ఏఈ అరుణ్ కుమార్ భూ సర్వే డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ మత్స్యశాఖ అధికారి భరత్ పశువైద్యాధికారి నవీన్ కుమార్ రెడ్డి ఏపీఎం మధుసూదన్ వైకాపా నాయకులు. పసుల శ్రీనివాస్ నాయుడు మల్యాల శంకర్ శాతనకోట వెంకటేష్ దేవ సహాయం కౌన్సిలర్ ధర్మారెడ్డి జూపాడు బంగ్లా సింగిల్ విండో చైర్మన్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బాబును సీఎం చేసేందుకే పవన్ పనిచేస్తున్నాడు

**ముందస్తుపై క్లారిటీ ఇచ్చిన ఎంపీ**

**రాజమహేంద్రవరం, జూలై, 10:**



ముందస్తు ఎన్నికలు ఉండవని ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. ముందస్తు ఉంటుందని టీడీపీ, జనసేన పార్టీలో ఊహాగానాలు సృష్టిస్తున్నాయని ఆయన విమర్శించారు. మీడియాతో ఎంపి మిథున్ రెడ్డి మీడియాతో ముచ్చటిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. క్యాబినెట్ విస్తరణ ఉండదన్నారు..ఇదంతా ఊహాగానాలు.. డైరెక్ట్ ఎన్నకలే అని తేల్చి చెప్పారు. అమలాపురంలో మళ్ళీ విశ్వరూప్ పోటీ చేస్తారని క్లారిటీ ఇచ్చారు. వారసత్వలకు ఇంకా సమయం ఉందన్నారు. ఒక ఫ్యామిలీలో ఒకరికి అవకాశం ఇవ్వాలని పార్టీ ముందుకు పోతుందన్నారు.

టీడీపీ అధినేత చంద్రబాబు నేతృత్వంలో పవన్ కల్యాణ్ పని చేస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. చంద్రబాబుని సీఎం చేయాలనే టార్గెట్‌తో జనసేన పావులు కదుపుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన 34 సీట్లలో పోటీ చేస్తుందని ప్రచారం జరుగుతోందని.. అసలు ఆ సీట్లలో ఎన్నింటిలో పోటీ చేస్తుందో కూడా ఇప్పటి వరకు క్లారిటీ లేదని అన్నారు.

దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న టాప్ 10 రాష్ట్రాల్లో ఏపీ చేరిందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం వైసీపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో వైసీపీ కలుస్తుందంటూ వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. అవి కేవలం ఊహాజనితం మాత్రమేనని అన్నారు.

## అసభ్యకర పోస్టులపై పోలీసులకు జనసేన నేతల ఫిర్యాదు

**జగిత్యాల**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై వైఎస్సార్ సీపీ నేతలు పెట్టిన పోస్టులపై జగిత్యాల జనసేన నేతలు జగిత్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం జనసేన జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్దన్ నేతృత్వంలోని జనసేన నాయకులు జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు పవన్ కళ్యాణ్ తోపాటు అభిమానులు, అనుబంధ సంఘాల మనోభావాలను దెబ్బతీసేలా పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని టార్గెట్ చేస్తూ పోస్టులు పెడుతున్నారని జనార్దన్ అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న పవన్ కళ్యాణ్ ప్రశ్నలకు జవాబు చెప్పలేక వై.ఎస్ జగన్ తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు తమ వైఖరిని మార్చుకోకపోతే తెలంగాణ జన సైనికుల, వీర మహిళల ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందని బెక్కం జనార్దన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చింత సుధీర్, శ్రీకర్, ఎదురుగట్ల ప్రభాకర్, అల్లెపు రమేష్, సంజీవ్, బొదాసు తిరుపతి, మహమ్మద్ హాజి, శివ, రాజు, రవి, మల్లేష్ లు ఉన్నారు.

# కడప జిల్లా టీడీపీ లిస్ట్ రెడీ

**కడప, జులై 10 :**

సాధారణ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో వైసీపీ, టీడీపీలు అవసరమైన కసరత్తును వేగవంతం చేస్తున్నాయి. నిత్యం జనం మధ్యలో ఉండే కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఎన్నికల బరిలో దింపే అభ్యర్థులపై దృష్టి పెట్టాయి. అయితే అధికార వైసీపీ మాత్రం ఉమ్మడి కడపలో దాదాపు సిట్టింగులకే టికెట్ ఖరారు చేసే అవకాశం ఉండడంతో వీటిపై ప్రత్యేక కసరత్తు చేయాల్సిన అవసరం కనిపించడంలేదు. ఆ పార్టీ కూడా అభ్యర్థుల ఎంపిక అనే అంశాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఏదో ఒక ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ప్రజల మధ్య ఉండేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంది. ఇక ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీకి ఉమ్మడి జిల్లాలో అభ్యర్థుల ఖరారు తలనొప్పిగా మారింది. జిల్లాలో పది అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటివరకు జమ్మలమడుగు పులివెందుల మినహా ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయాల్సింది. వీటిలో కమలాపురం, మైదుకూరు నియోకవర్గాల అభ్యర్థులపై స్పష్టత ఉన్నా ప్రకటించాల్సి ఉంది. మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో ఒకరికి మించి ఇద్దరు, ముగ్గురు, నలుగురు కూడా టికెట్ కోసం ప్రయత్నం చేస్తుండంతో ఎవరికి టిక్కెట్ ఇవ్వాలన్నది అధిష్టానానికి తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో సర్వేలకు ప్రధానం ఇస్తోంది. లోకేష్ పాదయాత్ర తర్వాత జిల్లాలో తెలుగుదేశం పార్టీ సర్వే బృందాలు పార్టీ పరిస్థితులు, జనంలో తెలుగుదేశం పార్టీకి ప్రాధాన్యం ఏ మేరకు పెరిగింది. ఈ అంశాలకు జిల్లాలో ప్రాధాన్యం ఇవ్వాలి. ఇలాంటి అంశాలతో సర్వే చేస్తున్నప్పటికీ ఆరు నియోజకవర్గాల్లో అభ్యర్థులపై కూడా సర్వే బృందాలు నిశిత పరిశీలన కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు సమాచారం. ఈ సర్వే ఆధారంగా, అలాగే అధినేత చంద్రబాబుకు జిల్లాలో నాయకులపై, జిల్లా పట్ల ఉన్న అభిప్రాయాలతో అభ్యర్థుల ఖరారుకు తుది రూపం ఇచ్చి దసరా నాటికి అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులపై స్పష్టత ఇచ్చే పనిలో ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాలోని ఆరు నియోజకవర్గాలైన ప్రొద్దుటూరు, బద్వేలు, కడప, రాజంపేట, రైల్వే



కోడూరు, రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్‌లకు పోటా పోటీ ఏర్పడింది. ఆశా హీరో సంఖ్య సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ ఆరు చోట్ల అభ్యర్థిత్వాలపై సరైన స్పష్టత కనిపించకపోవడంతో దేశం కార్యకర్తలు కూడా అయోమయంలో ఉన్నారు. ఏ నాయకుడు వద్ద పని చేయాలో తెలియక వర్గ పోరులో నలిగి పోవాల్సి వస్తోంది. ఈ నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించడం తెలుగుదేశం పార్టీకి అంత సులువైన అంశం కాదు. అభ్యర్థిగా అవకాశం దక్కని వారు అసంతృప్తికి గురి కావడం, పార్టీకి నష్టం కలిగించే అవకాశాలకు దారితీసే పరిస్థితి ఎదురు కావడం లాంటి పరిణామాలు ఎదురవుతాయన్న ఆందోళన పార్టీలో కనిపిస్తోంది. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టికెట్ తనకే అన్న ధీమాతో ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉండగా టిక్కెట్టుపై మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కూడా నమ్మకంతో ఉన్నారు. మరో మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి ఆశావహుల్లో ఉండగా ఇటీవల కొద్ది రోజులుగా రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ సోదరుడు సీఎం సురేష్ పార్టీలో క్రియాశీలకంగా మారారు. నలుగురిలో ఎవరు అభ్యర్థి అవుతారు అన్నది స్పష్టత రావాల్సి ఉంది. కడప అసెంబ్లీలోనూ ఎక్కువమంది ఆశావహులున్నారు. అయినా ప్రధానంగా ఇద్దరు పేర్లు మాత్రమే వినిపిస్తున్నాయి. వీరిలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మిరెడ్డి కోడలు, కార్పొరేటర్ ఉమాదేవి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధవి ఉన్నారు. వీరితో పాటు నియోజకవర్గ ఇన్చార్జి అమీర్ బాబు కూడా టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. వీరిలో ఎవరిని అభ్యర్థిగా ఖరారు చేస్తారన్నది ఆ పార్టీలో ఉత్కంఠ గా మారింది. యస్సీ రిజర్వడ్ అసెంబ్లీ నియోజకవర్గం బద్వేలులో కూడా ఆశావహులసంఖ్య ఎక్కువగా ఉంది. వీరిలో గత ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ మొదటి వరుసలో ఉన్నారు. పోరుమామిళ్ళకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి రోషన్న పేరు కూడా బాగా వినిపిస్తోంది. వీరు ఇరువురే కాకుండా కడపకు చెందిన మాజీ గవర్నమెంట్ ప్రాసిక్యూటర్ గుర్రప్ప టికెట్ కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లా నుంచి వేరైన అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రాయచోటి, రైల్వే కోడూరు, నియోజకవర్గాల పైనా తెలుగుదేశం పార్టీ సర్వే బృందం అభ్యర్థులపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు సమాచారం. ఇక్కడి రాజంపేట అసెంబ్లీ నుండి మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చెంగల్ రాయుడు టికెట్ కేసులో ముందు వరుసలో ఉండగా రాయచోటి చెందిన ప్రముఖ విద్యా సంస్థల అధినేత జగన్మోహన్ రాజు గట్టి ప్రయత్నంతో ఉన్నారు. టికెట్‌పై ధీమా కూడా వ్యక్తం చేస్తున్నారు. మరో రిజర్వుడు నియోజకవర్గం రైల్వే కోడూరులో గత ఎన్నికల్లో పోటీ చేసిన పంతగాని ప్రసాదు ఆశావహుల్లో టిక్కెట్‌పై ఖచ్చితమైన ధీమాను వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇక్కడ ప్రధాన నాయకుడైన విశ్వనాథ నాయుడుకు ప్రసాద్‌కు సరైన సంబంధాలు కనిపించడం లేదు. ఇక్కడ నుండి మరో మహిళ అనితా దీప్తి టికెట్ రేసులో ఉన్నారు. ఈమెకు విశ్వనాథ నాయుడు మద్దతు ఉంటుందని భావిస్తున్నారు. రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గంలోకి వస్తే ఇక్కడి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డితో పాటు మరో ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి కూడా టికెట్ ఆశిస్తున్నారు. వీరే కాకుండా మరో నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టికెట్ కోసం గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. ఇలా ఇద్దరు, అంతకుమించి ఆశావహులు ఉన్నచోట నిశిత పరిశీలనతో అభ్యర్థిని ఖరారు చేసేందుకు చంద్రబాబు నాయుడు పార్టీ సర్వేలతో పాటు ఆయనకు సంబంధాలు ఉన్నా వారితో కూడా సమాచార సేకరణ చేసి తుది జాబితా సిద్ధం చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం .ఈ నేపథ్యంలోనే పార్టీ వ్యూహ కర్త రాబిన్ శర్మ టీం జిల్లాలో పర్యటిస్తున్నట్లు సమాచారం.

# టీసీ బుక్స్ లేవు.. నెలాగండి

**హైదరాబాద్, జులై 10:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పేద పీట వేస్తోందని ఎమ్మెల్యేలు, మంత్రులు పదే పదే చెబుతున్నా వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయని తెలిపేందుకు ఈ ఒక్క ఉదాహరణ చాలు. ఓ విద్యార్థి ఇటీవలే హైదేరాబాద్ బహదూర్ పుర కేజీబీవీలో 8 వ తరగతి వరకు చదువుకొని 9వ తరగతికి మరో పాఠశాల్లో చేరేందుకు టీసీకి అప్లై చేసుకుంది. అయితే పాఠశాల ప్రిన్సిపాల్ తమ పాఠశాలలో టీసీ బుక్ అయిపోయిందని ఉన్నతాధికారులకు చెప్పామని, అక్కడ నుండి టీసీ బుక్ లు రావడానికి నెల సమయం పడుతుందని చెప్పడంతో ఆ విద్యార్థిని ఏమి పాలుపోలేని స్థితిలో ఉండిపోయింది. ఆ విద్యార్థినికి 9వ తరగతి మరో పాఠశాల్లో చేరేందుకు ఆ పాఠశాల యాజమాన్యం టీసీ కావాలని కోరడంతో ఆ విద్యార్థిని తిరిగి కేజీబీవీ ప్రిన్సిపాల్ ను మరో సారి వేడుకొంది. దీంతో ప్రిన్సిపాల్.. సదరు పాఠశాలకు ఒక లేఖను పంపారు. తమ పాఠశాలలో టీసీ బుక్ వచ్చినంత వరకు అడ్మిషన్ కు అనుమతించండి అంటూ సిఫారసు లేఖ రాయడం గమనార్హం. రాష్ట్రంలో విద్యావవస్థ దుస్థితికి ఈ ఘటన అద్దంపడుతుందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రతిపక్షాలపై మంత్రి హరీష్ రావు ఫైర్

**సంగారెడ్డి**




ప్రతిపక్షాలపై మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో అయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ తో పేగుబంధం వుంది. తెలంగాణ పై ఫేక్ ప్రేమ ప్రతిపక్షాలది ఫెవికల్ ప్రేమ కేసీఆర్ ది. ఎన్నికలు రాగానే అధ్యక్షులు మార్చుతున్నారు. ఔట్ డేటెడ్ లీడర్లను చేర్చుకున్న మీకు ఓటమి తప్పదు. మీ ప్రయత్నాలు ఫలించావు..ప్రభంజనం బీఆర్ఎస్ దే. కాంగ్రెస్ వాళ్ళు కర్ణాటకలో 600 పెన్షన్ ఇచ్చి ఇక్కడ ఫెక్ మాటలు చెబుతున్నారు. మీరు గెలిచిన కర్ణాటక లో ముందు 4 వేల పెన్షన్ ఇవ్వండి. ఢిల్లీల గులాం గిరి చేయడానికి బీజేపీ, కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తున్నాయి. తెలంగాణ ప్రజలే మాకు హై కమాండ్. ప్రతిపక్ష నాయకులు ఢిల్లీలో బటన్ ఒత్తితే ఇక్కడ యాక్షన్ చేస్తారు. ఢిల్లీకి తెలంగాణ ఆత్మగౌరవం కుదవపెట్టాల్సిన అవసరం లేదు. ప్రధాని మోడీ కోచ్ ఫ్యాక్టరీ కావాలంటే వ్యాగన్ యూనిట్ ఇచ్చారు. 20 వేల కోట్ల కోచ్ ఫ్యాక్టరీ ఎక్కడ 5 వేల కోట్ల వ్యాగన్ ఫ్యాక్టరీ ఎక్కడ. గుజరాత్ కి లడ్డు తీసుకుపోయి తెలంగాణ కి పిప్పర్ మెంట్ ఇచ్చారు. సహజంగా ఇచ్చే కేటాయింపులకు బిజెపి వాళ్ళు చంకలు గుద్దుకుంటున్నారని అయన అన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**కొత్తగూడెం**



లక్ష్మీదేవిపల్లి మండలం హమాలి కాలనీ గ్రామానికి చెందిన చవాన్ సుభాష్, కొలి సమ్మయ్యలు చతీష్ గడ్ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలపాలయ్యారు. ఇద్దరు ప్రాణాపాయస్థితిలో వీరికి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చిన ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ తన మిత్రులైన రామకృష్ణ, యంజె రాజు, ప్రణయ్ కుమార్ లతో కలిసి వారి వారి మిత్రుల ద్వారా కొంత మొత్తాన్ని సమీకరించారు. ఖమ్మం కిమ్స్ హాస్పిటల్, మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితుల్ని పరామర్శించిన ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, తాళ్ళపల్లి రాజు(ఎంజేఆర్), రామకృష్ణ (ఆర్కె), ప్రణయ్ కుమార్ (గున్ను) బాధితులకు 40 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అడిగిన వెంటనే బాధితుల కోసం మంచి మనసుతో ముందుకు వచ్చి సహాయం చేసిన శ్రేయోభిలాషులకు, మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరొకసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి రాబోయే రోజుల్లో బాధితులకు మరికొంత ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

# హైదరాబాద్‌లో సోలార్ సైక్లింగ్ ట్రాక్ - ఆగస్టు 15న ప్రారంభం

**హైదరాబాద్**

హైదరాబాద్ లో వినూత్నమైన సైకిల్ ట్రాక్ అందుబాటులోకి రానుంది. సోలార్ రూఫ్ టాప్ సైకిల్ ట్రాక్ హైదరాబాద్ కు ఒక ట్రెండ్‌సెట్టర్‌గా మారబోతుంది. రెండు మార్గాల్లో 23 కిలో మీటర్ల పొడవునా సోలార్ సైక్లింగ్ ట్రాక్ ను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఆగస్టు 15వ తేదీన ప్రారంభించేందుకు అవసరమైన పనుల్లో రాష్ట్ర సర్కారు నిమగ్నమైంది. ఐటీ కారిడార్ లోని నానక్ రాంగూడ నుంచి తెలంగాణ పోలీస్ అకాడమీ వరకు ఎనిమిది కిలోమీటర్లు, నార్సింగి నుంచి కోంపల్లి వరకు 15 కిలో మీటర్ల మేర ట్రాక్ ను ఏర్పాటు చేస్తోంది. హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ విభాగమైన హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ 4.5 మీటర్ల వెడల్పులో మూడు లేన్లుగా సైక్లింగ్ ట్రాక్ ను నిర్మిస్తుంది. రోడ్డుమార్గంతోపాటు ఫెన్సింగ్ తో కూడిన నిర్మాణం పూర్తయింది. సోలార్ ప్యానల్స్ ను బిగించాల్సి ఉంది. సైకిల్ ట్రాక్ పై పరుగులు పెట్టేందుకు సైకిళ్లను సైతం అందుబాటులో ఉంచేందుకు హెచ్ఎండీఏ చర్యలు చేపట్టింది. రెండు మార్గాల్లో నగర వాసులకు సైకిళ్లను కిరాయికి ఇచ్చేందుకు, వాటి నిర్వహణ కార్యకలాపాలు చేపట్టేందుకు ఏజెన్సీలను ఎంపిక చేసే పనుల్లో అధికారులు నిమగ్నమై ఉన్నారు. ఈ నెలాఖరు వరకు సైకిళ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు. ట్రాక్ పైకి సొంత, రెంట్ సైకిళ్లు తిరిగేలా ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 13వ దీనికి ప్రీ బిడ్ సమావేశాన్ని అధికారులు వివరించారు. ఈనెల 25న టెండర్లను తెరిచి, అర్హులైన వారిని ఎంపిక చేస్తామని అధికారులు వివరించారు. పార్కింగ్ స్థలాలు, నిఘా కెమెరాలు, సైకిల్ డాకింగ్, ఫుడ్ కోర్టులు, తాగునీరు, విశ్రాంతి గదులు, ప్రాథమిక రిపేర్ షాపులు, ఇతర మౌళిక సదుపాయలు అందుబాటులో ఉంటాయి.

**ఓఆర్ఆర్ వెంబడి..**

ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వెంబడి సైకిల్ ట్రాక్ నిర్మాణం, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు తదితర పనులకు ఇటీవల టెండర్లు పిలిచారు. నార్సింగి నుంచి కొల్లూరు వరకు 13 కిలో మీటర్లు, నానక్ రామ్‌గూడ నుంచి తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ (టీఎస్‌పీఏ) వరకు 8 కిలో మీటర్ల మేర ఈ ట్రాక్ నిర్మించనున్నారు. ఇది సర్వీస్ రోడ్డు, ఔఖీఖీ క్యారేజ్ వే మధ్య అభివృద్ధి చేస్తారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న సైకిల్ ట్రాక్‌ల్లా కాకుండా, ఈ సైకిల్ ట్రాక్ సైక్లిస్టులకు ఎండ, వర్షం ఇతర కఠినమైన వాతావరణ పరిస్థితుల నుంచి రక్షణను అందిస్తుంది. అలాగే సాధారణ ట్రాఫిక్ నుంచి దూరంగా ఉండడంతో భద్రతకు భరోసా ఇస్తుంది.

**సోలార్ రూఫింగ్ ద్వారా 16 మెగావాట్స్ విద్యుత్**

సైక్లిస్టుల కోసం ఫుడ్ కోర్టులు, నిఘా కెమెరాలు, తాగునీరు, సైకిల్ రిపేర్ షాపులు కూడా ట్రాక్ పక్కన ఏర్పాటు చేయనున్నారు. ఇవి 24౼7 లైటింగ్ తో ఉంటాయి. లైటింగ్ కోసం సోలార్ రూఫ్ ఏర్పాటు చేస్తారు. సైకిల్ ట్రాక్ సోలార్ రూఫింగ్ ద్వారా దాదాపు 16 ఓచి శక్తిని ఉత్పత్తి చేయవచ్చని అధికారులు అంటున్నారు. ఈ సోలార్ పవర్ ను ఔఖీఖీ వెంబడి డ్రిప్ ఇరిగేషన్, వీధిలైట్ల కోసం వినియోగిస్తారని ఊఓఆం అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ కోసం రెన్యూవబుల్ ఎనర్జీ సర్వీస్ కంపెనీ మోడల్‌ను స్వీకరించారు. దీని ప్రకారం ఒక ఖీఇూఆూ ఆపరేటర్ సోలార్ రూఫ్ కోసం అయ్యే వ్యయాన్ని పెట్టుబడి పెట్టనున్నట్లు అధికారులు చెప్పారు. దీనిని 25 సంవత్సరాల పాటు నిర్వహిస్తారు.

# బెస్ట్ షార్ట్ ఫిలిం పోటీలు

**పెద్దపల్లి**

జిల్లాలోని షార్ట్ ఫిలిం, యూట్యూబర్లకు వారి ప్రతిభను గుర్తించేందుకు సర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకు లు తమ్మెర మన్మోహన్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవసమాజ నిర్మాణమే ధ్యేయంగా షార్ట్ ఫిలింలు, యూట్యూబ్ కథా చిత్రాలు నిర్మించి పోటీలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ఈనెల 20 లోగా వారి చిత్రాలను 8886111981 నెంబర్ ద్వారా పంపవచ్చని వివరించారు. గడువులోగా అందిన షార్ట్ ఫిలింలు, యూట్యూబ్ కథా చిత్రాలను పరిశీలించి ఈనెల 23న గోదావరిఖని లో ప్రదర్శిస్తామని తెలిపారు. ఆసక్తి కలవారు సమాజాన్ని మేలుకొలిపే సందేశాత్మక చిత్రాలను నిర్మించి పోటీలకు పంపాలని సూచించారు. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ 10వేలు, ద్వితీయ రూ. 5వేలు, తృతీయ రూ. 3 వేలు నగదు బహుమతులు అందించి ప్రోత్సహిస్తా మని ప్రకటించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని షార్ట్ ఫిలిం, యూట్యూబ్ నిర్మాతలు, దర్శకులు సద్వినియోగం చేసుకుని వారి టాలెంట్ ప్రదర్శించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దర్శక, నిర్మాతలు, కళాకారులు మంద భాస్కర్ యాదవ్, మార్కు లక్ష్మన్, కుమార్ పటేల్, సదానందం, నీలి శ్రీకాంత్, రమాకాంత్, కచ్చు అంజయ్య, శేఖర్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత అధికారులదే

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల**

అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని జగిత్యాల ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషఅన్నారు. సోమవారం రోజున సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ఆనంతరం ఓటు నమోదు కార్యక్రమాలపై అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటు హక్కు నమోదుపై జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలు, కళాశాల స్థాయి నుండి విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడం ద్వారా నిజమైన, ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా సిద్ధం చేయవచ్చని అన్నారు. ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించిన నిర్ణీత ఫారాలను వినియోగించే అంశాలపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. కోత్తగా నమోదు చేసుకునే వారు ఫారం -6, అభ్యంతరాలు, తొలగింపులకు ఫారం -7, మార్పులకు ఫారం -8 ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంగవైకల్యం కలిగి ఉండి18 ఏళ్లు నిండిన వారికీ ఓటరుగా నమోదు చేసుకోవాలని, పిడబ్ల్యుడి ఓటరుగా గురించాలని సూచించారు. జిల్లాలోని ప్రజలకు ఫారాల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. 2023 అక్టోబర్ 01 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవచ్చని, ఇప్పటికే 17 ఏళ్లకు పైబడిన వారు కూడా తమ పేరును స్థానిక బూతుస్థాయి అధికారులు, రెవెన్యు కార్యాలయాలలో లేదా ఎన్వీఆర్డీ ద్వారా కానీ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని యువత తమ పేరును తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, స్వయం సహాయక మహిళా సంఘాలు వారి గ్రూపులో కానీ, గ్రామంలో కానీ అర్హత కలిగిన వారి పేరును ఓటరుగా నమోదు చేయించాలని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన పరుస్తూ చైతన్యం తీసుకురావాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో జరిగిన గత ఎన్నికలలలో పోలింగ్ శాతం మందకొడిగా ఉందని, పట్టణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. నైతిక బాధ్యతగా గుర్తించి ప్రతీ ఒక్కరు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవడంతో పాటు ఓటు వేసే విధంగా భాగస్వామ్యులు కావాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, మంద మకరంద, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా పంచాయతి అధికారి దేవరాజ్, మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సాయిబాబా, జిల్లా పౌర సంబంధాల అధికారి భీమ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.యు.ఐ జిల్లా కార్యదర్శిగా జీవన్ కుమార్

**బద్వేలు**

కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యు.ఐ) కడప జిల్లా కార్యదర్శిగా బద్వేల్ నియోజకవర్గానికి చెందిన జ్యేష్టది జీవన్ కుమార్ ను నియమిస్తూ ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధు యాదవ్ నియామక పత్రాన్ని పంపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెరెడ్డి తులసిరెడ్డి చేతుల మీదుగా వేంపల్లిలోని ఆయన స్వగృహంలో జీవన్ కుమార్ కు అందజేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం జీవన్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మీడియా సెల్ రాష్ట్ర చైర్మన్ తులసిరెడ్డి గారికి, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మంథని**

వర్షాకాలం ప్రారంభం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోనీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోని అప్రమత్తంగా ఉండాలని మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్ సూచించారు.సోమవారం మంథని మున్సిపల్ పరిధిలోని పలు వీధులను మున్సిపల్ వైస్ చైర్మన్ అరెపల్లి కుమార్ సందర్శించి పరిశీలించారు. పోచమ్మ వాడలో మిషన్ భగీరథ లైను పనులను పర్యవేక్షించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నీటి సమస్య ఉండడంతో విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి లక్ష్మి మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కు తెలియజేయగా ఆమె వెంటనే స్పందించి వైస్



చైర్మన్ అరేపెల్లి కుమార్ ను పాఠశాలకు పంపించి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అందులో భాగంగానే ఆయన పాఠశాలను సందర్శించి నూతన భవనాన్ని, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై స్పందించకపోతే మరో ఉద్యమం తప్పదు

**బద్వేలు**

విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే మరో ఉద్యమం తప్పదని ఏపీటీఎఫ్(257) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.శ్యామ్ సుందర్ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా , ఎస్టీయూ రాష్ట్ర ఆదనపు ప్రధాన కార్యదర్శి కె.బాలగంగి రెడ్డి హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల, విద్యారంగ అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ భవన్లో ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ మాదన విజయకుమార్ అధ్యక్షతన జిల్లా సదస్సు జరిగింది.

ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ రెడ్డి, లక్ష్మీరాజా, బాలగంగి రెడ్డి లు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నాయకుని హోదాలో ఉద్యోగ,ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చాడన్నారు. వాటిని నమ్మి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే, ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించాడన్నారు. నాలుగేళ్ల పరిపాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదన్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి మాట తప్పాడన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకుండా గ్యారెంటీ పెన్షన్ స్కీమును అమలు చేస్తామనడం ఉద్యోగ, ఉపాధ్యాయులను దగా చేయడమేన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి ఉద్యోగుల వేతనాలలో కోత విధించి చరిత్రకెక్కాడని ఎద్దేవా చేశారు. 11వ పిఆర్సీ బకాయిలతోపాటు, ఏడు డిఏ బకాయిలను కూడా చెల్లించలేదని ఆరోపించారు. ప్రస్తుతం మరో మూడు డిఏ లను కూడా చెల్లించాల్సి ఉందన్నారు.



ఉద్యోగ,ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ రుణాలు, ఫైనల్ పేమెంట్ ల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తున్నదని విమర్శించారు. పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి పాఠశాలల పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను, విద్యాశాఖాధికారులను భయభ్రాంతులను చేయడం తగదన్నారు. వ్యవస్థీకృత లోపాలను స్నేహపూరితమైన వాతావరణంలో సలహాలు సూచనల ద్వారా పరిష్కరించాలే తప్ప , వేధింపులతో పరిష్కారం కావన్నారు. ముఖ్య కార్యదర్శి దూకుడును ప్రభుత్వం నిలువరించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే గతంలో విజయవాడలోని బిఆర్టీఎస్ రోడ్డులో చేపట్టిన ఉద్యమ స్ఫూర్తితో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ మాదన విజయ కుమార్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో రాష్ట్ర ప్రభుత్వం జీవో 117 ను జారీ చేసి విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదన్నారు. పాఠశాల విలీనం పేరుతో ప్రాథమిక విద్యను ధ్వంసం చేశారని ఆరోపించారు. గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 5400 ప్రాథమిక పాఠశాలను విలీనం చేశారన్నారు. ఉపాధ్యాయులకు 30 వేల పదోన్నతులు చేపడుతున్నామని ఊరించి కేవలం 6 వేల పదోన్నతులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రభుత్వ చర్యల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 14 వేల పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 98 లోపు విద్యార్థులున్న 2400 ప్రాథమికోన్నత పాఠశాలలను, 137 లోపు విద్యార్థులున్న 505 హైస్కూల్ సెక్షన్లను డీగ్రేడ్ చేసి కుదించేందుకు కుట్ర పన్నుతున్నదన్నారు. 117 జీవోను అమలు చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45 వేల పాఠశాలలలో 20వేల పాఠశాలను డీగ్రేడ్ చేయడం కానీ మూసి వేయడం కానీ చేయాలని ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ ప్రాథమిక విద్యకు సమాధి కట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని దుయ్యబట్టారు. జూలై 2023 నుండి అమలు చేయాల్సిన 12వ పిఆర్సీని తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు.

ఈ సదస్సులో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, ఏపీటీఎఫ్(1938) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్.అబ్దుల్లా, యుటిఎఫ్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, అన్నమయ్య జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.హరి ప్రసాద్, ఎస్.జాబీర్, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి, ట్రెజరర్ రాజశేఖర్, ఏపీటీఎఫ్(257) జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.భాస్కర్ రెడ్డి, నాగ రాజు, బిటిఏ జిల్లా అధ్యక్షులు హరి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రాజకీయాలు మాట్లాడుకున్నాం

**హైదరాబాద్**

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం నాడు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. తరువాత పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత, మా జిల్లా నేత భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలవాలని వచ్చాం. జిల్లాకు సంబంధించిన రాజకీయాలపై చర్చించాం. ఈ రాష్ట్రంలో కెసిఆర్ పరిపాలనను బంగాళాఖాతంలో కలపడంపై చర్చించామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తీరు, కెసిఆర్ పట్ల నేను కొట్టినట్లు చేస్తా నువ్వు ఏడ్చినట్లు చెయ్యి అన్నట్లుగా ఉంది. రాష్ట్రంలో ఇప్పుడు రెండే వర్గాలు వున్నాయి. . ఒకటి ప్రభుత్వ అనుకూల వర్గం రెండు వ్యతిరేక వర్గం. ప్రజలు ఈసారీ కేసీఆర్ ఇంటికి పంపాలని బలంగా డిసైడ్ అయి ఉన్నారు. ఏపీ వెళ్లి.. సీఎంఓ



అధికారులు మాత్రమే కలిశా.. జగన్మోహన్ రెడ్డిని మాత్రం నేను కలవలేదు. నా సంస్థకు సంబంధించిన కాంట్రాక్ట్ పనులకు సంబంధించిన అంశాలు అధికారులతో చర్చించా. షర్మిల టాపిక్ ఏమాత్రం చర్చించలేదు. వైఎస్ఆర్సిపి పార్టీని తెలంగాణలో వద్దనుకున్నాడు జగన్. అలాంటిది చెల్లి కోసంప్రయత్నం అంటూ ఉండదు. షర్మిల చేరికకు సంబంధించి.. పార్టీలో పెద్దవాళ్ళు ఉన్నారు వాళ్లే చూసుకుంటారని అన్నారు.

# ఎస్సీ చిన్నపిల్లల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి

**ఎమ్మిగనూరు**

ఎమ్మిగనూరు నియోజకవర్గం లో ఎస్సీ చిన్నపిల్లల వసతి గృహం లేక విద్యార్థి విద్యార్థినీలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, సంక్షేమ వసతి గృహాలకు సొంత భావనాలు ఏర్పాటు చేసి రెగ్యులర్ వార్డెన్ లను నియమించాలని, ఖాళీగా ఉన్న కామటి వంటమనిషి వాచ్మెన్ పోస్టులు భర్తీచేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం లో తహసిల్దార్ కె. ఆంజనేయులు కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో అధికారులు బస చేసి సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించాలని తెలిపారు. అద్దె భవనాలలో ఇరుకైన గదుల్లో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, అన్ని వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉన్నాయని వాటికి సొంత భవనాలు నిర్మించాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంక్షేమ శాఖ అధికారులు స్పందించి, ఎమ్మిగనూరు పట్టణంలోఎస్సీ చిన్నపిల్లల హాస్టలు బాలురు బాలికల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో సురేంద్ర, ప్రదీప్ ఓం దాస్,కుమార్ , పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన వైకాపా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

**బద్వేలు**

కడప జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి కలిశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటనలో ఉన్నారు .అందులో భాగంగా ముఖ్యమంత్రిని ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి కలవడం జరిగింది. ఆయనతోపాటు బద్వేల్ మార్కెట్



కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరెంట్ రమణారెడ్డి కూడా ముఖ్యమంత్రిని కలిశారు

# ఎంపీ విజయేంద్రప్రసాద్‌తో బండి సంజయ్ భేటీ

**హైదరాబాద్**

ప్రముఖ సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్‌తో ఎంపీ బండి సంజయ్ భేటీ అయ్యారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన బండి అరగంటకు పైగా పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న వరంగల్ సభలోని బండి ప్రసంగాన్ని తిలకించారు. ప్రసంగం పూర్తిగా విన్నాక బండికి పలు సలహాలు, సూచనలు విజయేంద్రప్రసాద్ చేసినట్లు తెలియవచ్చింది. అయితే ఈ భేటీ వెనుక ఏం జరిగింది..? ఈ సమయంలోనే ఎందుకు భేటీ అయ్యారు..? అనేది తెలియట్లేదు గానీ సోషల్ మీడియాలో, బీజేపీ, బీఆర్కాగా.. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా సూచన మేరకు బండి.. విజయేంద్రప్రసాద్ ఇంటికెళ్లి భేటీ అయ్యారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆ మధ్య 'రజాకార్ ఫైల్స్' సినిమాకు దర్శకత్వం వహించాల్సిందిగా సీనియర్ నేతలు తరుణ్ చుగ్, బండి సంజయ్‌గా కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తుండటంతో మరోసారి నడ్డా ప్రస్తావనకు తీసుకురావడంతో సినిమా గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా గతంలో ఆయన రజాకార్ల ఆగడాలపై దర్శకత్వం వహించిన 'రాజన్న' సినిమా గురించి



ప్రస్తావన వచ్చిందని సమాచారం. తెలంగాణ చరిత్రతో ముడిపడిన అంశాలు, గతంలో హైదరాబాద్ రాష్ట్రంలో పేదలపై జరిగిన అరాచకాలు, దాష్టీకాలపై 'రజాకార్ ఫైల్స్'సినిమా తీసేందుకు బీజేపీ విశ్వప్రయత్నాలు చేస్తోందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. బండి సంజయ్ ఇలా ప్రత్యేకంగా ఇంటికెళ్లి మరీ భేటీ కావడం ఇది రెండోసారి. దీంతో సినిమా గురించే అనే వార్తలకు మరింత బలం చేకూరినట్లయ్యింది.ఎస్ శ్రేణులు చిత్రవిచిత్రాలుగా చెప్పుకుంటున్నారు.ఇదిలా ఉంటే.. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియా కనిపించడంతో అప్పట్లో ఈ బండి సంజయే కదా.. 'ఆర్ఆర్ఆర్' మూవీ రిలీజ్ టైమ్‌లో హడావిడి చేసిందని గుర్తుకు తెచ్చుకుని మరీ విమర్శలు గుప్పిస్తున్నారు. అప్పట్లో సినిమాను, డైరెక్టర్ రాజమౌళిని విమర్శించారు. కాగా.. రాష్ట్రపతికోటాలో పెద్దల సభకు కేంద్రం రికమెండ్ చేయడంతో సోషల్ మీడియాలో రాజమౌళికి, ఆయన తండ్రికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అయితే.. బండిపై మాత్రం ఓ రేంజ్‌లో నెటిజన్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు ట్రోల్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికి రెండుసార్లు విజయేంద్రప్రసాద్‌తో ఇంటికెళ్లి మరీ భేటీ అయ్యారు.. అట్లుంటది మరి సినిమావోళ్లతోని అని నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

# దెబ్బతిన్న ఇళ్లకు పరిహారమేదీ ?

**ఏలూరు**

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలోగతేడాది జూలై నెలలో వచ్చిన గోదావరి వరదలకు కుక్కునూరు మండలంలోని అనేక గ్రామాలు వరద తాకిడికి మునిగి పోయాయి. గ్రామాల్లోని ఇళ్లలో 4-5 అడుగుల ఎత్తులో నీరు ప్రవహించాయి. నీటి ప్రవహంలో ఇళ్లలోని సామగ్రి, నిత్యావసర వస్తువులు కొట్టుకుపోయాయి. వరద ప్రభావంతో ప్రజలు నిరాశ్రయులయ్యారు. గోదావరి వరదలకు ముంపునకు గురైన గ్రామాలను సర్వే చేయడానికి వచ్చిన అధికారులు వరద నష్టం అంచనావేయటానికి ఏన్యూమరేషన్ ప్రక్రియను చేపట్టారు. అందులో భాగంగా ఉప్పేరు,తొండిపాక మరెడుబాక గ్రామాల్లో గోదావరి వరదలకు ముంపున గురైన ఇండ్లను సర్వే చేయడానికి వచ్చిన అధికారులను కొందరు వ్యక్తులు తమకున్న ధన బలం, రాజకీయ పలుకుబడితో ప్రలోభ పెట్టి గోదావరి వరద నీరు వాకిట్లోకి చేరిన ఇండ్లను వరద డ్యామేజ్ లిస్టులో పూర్తిగా దెబ్బతిన్నట్లు చూపడంతోపాటుగా గోదావరి ముంపునకు గురికాని ఇండ్లు గోదావరి వరదలకు పూర్తిగా దెబ్బతిన్నట్లు చూపారని, గోదావరి వరదలకు పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లను పాక్షికంగా దెబ్బతిన్నట్టుగా వరద డ్యామేజి లిస్టులో చూపడంతో బాధితులకు సక్రమంగా పరిహారం అందలేదని ఆరోపణలు వినవస్తున్నాయి. అధికార పార్టీ నాయకులు చెప్పిన వారి ఇళ్లను గుర్తించారని, నిజంగా దెబ్బతిన్న వారి ఇళ్లను వరద డ్యామేజి జాబితాలో గుర్తించలేదని బాధితులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులపాటు వర్షపు నీరు ఇళ్లలో ఉండటం వలన ఇళ్లు దెబ్బతిన్నాయని, కట్టుబట్టలతో బయటకు వచ్చిన వారికే సాయం అందించలేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు గోదావరి వరదలకు దెబ్బతిన్న ఇండ్లకు పరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు.

# సెకండ్ ఏఎన్ఏం లను పర్మినెంట్ చేయాలి

**జగిత్యాల**

సెకండ్ ఏఎన్ఏం లను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని, పనిబారం తగ్గించాలని సెకండ్ ఏఎన్ఏం ల సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల మమత ఎమ్మెల్సీ కవితను కోరారు.సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జగిత్యాల పర్యటనకు వచ్చిన సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మమతతో పాటు జయసుధ, జ్యోతి, పద్మ, శైలజ, జయప్రద, నీరజ లు కలిసి రెగ్యులరైజ్ చేయాలనే తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ విషయంలో ఎమ్మెల్సీ కవిత సానుకూలంగా స్పందించారని మమత తెలిపారు.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ తమపై పడుతున్న పని భారం తగ్గించాలని, ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న ఏఎన్ఏం లకు ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో తీవ్రమైన పని ఒత్తిడి ఉందని, మాతా శిశు సంరక్షణ సేవలు, గర్భిణీల నమోదు మొదలు వారు ప్రసవించే వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని



వైద్య పరీక్షలు చేయించడం భారంగా ఉందని కవిత దృష్టికి మమత తీసుకువచ్చారు. ప్రసవం వరకు తోడుండడం, పిల్లలకు టీకాల కార్యక్రమం, గృహ సందర్శన సేవలు, అసంక్రమిత వ్యాధుల కార్యక్రమాలు, మలేరియా, డెంగ్యూ వంటి కీటక వ్యాధుల నిర్మూలన, కుష్ఠ వ్యాధి నివారణ, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమముతో పాటు సీజనల్ వ్యాధుల చికిత్సలకు అన్నీ తామే చేస్తున్నామన్నారు.అంతేకాక కెసిఆర్ కిట్, డాటా ఎంట్రీ, ఇ-సంజీవని టెలిఫోన్ కాల్స్, 32 రిజిష్టర్ల డాటా ఎంట్రీ, టీకాల కార్యక్రమము, డేటా ఎంట్రీ వంటి అనేక పనులు మేము చేస్తు ఒత్తిడికి గురవుతున్నామని మమత వివరించారు.ప్రతి గ్రామంలో, అర్బన్ వార్డుల్లో ప్రజలకు దగ్గరగా ఉండి ఇళ్లిళ్లు తిరిగి వారి బాగోగులు చూసే ఏకైక ప్రభుత్వ శాఖ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అంటూ అందులో గత 16 ఏళ్లుగా పనిచేస్తున్న మాగురించి ఎవరూ పట్టించుకోవడం లేదని, వెంటనే మమ్మల్ని రెగ్యులర్ చేయాలని కోరారు.ప్రజల సంక్షేమనీ కోసం మేము తీవ్రంగా శ్రమిస్తున్న, మా సంక్షేమం గురించి ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.చాలా మంది 2 వ ఏఎన్ఏం లు పదవీవిరమణకు దగ్గరగా ఉన్నారని, వారిని అందుబాటులో ఉన్న ఖాళీలలో సీనియరిటి, ఆర్ఓఆర్ ఆధారంగా ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండా భర్తీ చేయాలని కవితకు విజ్ఞప్తి చేశారు.ముందుగా ఎంపిహెచ్ఏ మాదిరిగా మూలవేతనం, కరువుభత్యం,ఇంటి అద్దె చెల్లించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చూడాలని ఎమ్మెల్సీనీ మమత కోరారు.ఒకవైపు పని ఒత్తిడి మరోవైపు చాలీచాలని జీతాలతో ఎన్నో ఇబ్బందులను ఎదూర్కొంటున్నామని, పెరిగిన ధరలతో మా జీతాలు పోటీపడలేక జీవచ్ఛవంలా బతుకున్నామని, మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రెగ్యులరైజ్ చేయాలని మమత ఎమ్మెల్సీ కవిత కు విజ్ఞప్తి చేశారు.

# సమస్యల సాధనకై మత్స్యకారులు ఏకతాటిపై నిలవాలి

**మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కొండమోని సత్యం**

**నాగర్ కర్నూల్**



అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న మత్స్యకారుల సమస్యల సాధనకై అందరూ ఏకతాటిపై నిలవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని మండల ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు కొండమోని సత్యం అన్నారు. సోమవారం జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన మత్స్యకారులు లింగాలలో ర్యాలీ నిర్వహించినబ అనంతరం కొత్త బస్టాండ్ ఎదురుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న మత్స్యకారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించినప్పుడే ప్రమాదాలను నివారించి మనుగడ సాధించవచ్చునని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వసతులను సద్వినియోగపరుచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. వృత్తిలో మెలుకువలు నేర్చుకునే విధంగా ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత సొసైటీసభ్యులపై ఉందన్నారు. వ్యవసాయదారులకు ఇస్తున్న ఐదు లక్షల బీమా మాదిరిగానే సాధారణంగా మృతి చెందిన మత్స్యకారులకు కూడా ప్రమాద బీమా వర్తింపచేయాలని అన్నారు. ముదిరాజ్ లను బీసీ-డీ నుండి బిసి -ఏ గ్రూప్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సొసైటీ డైరెక్టర్ లింగస్వామి మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, యాదగిరి సలేశ్వరం, లింగాల సొసైటీ అధ్యక్షులు సింగల్ డైరెక్టర్ అల్లె శ్రీను, లక్ష్మయ్య, చెన్నయ్య, కృష్ణ ,శ్రీరాములు, శివ ,రాములు, మనోహర్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులు తమ పర్యటనల నివేదికలను సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్**

**నాగర్‌కర్నూల్**



జిల్లాలో అధికారుల పర్యటనలకు సంబంధించిన నివేదికలు సమర్పించాలని, ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు పి. ఉదయ్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన సమీకృత జిల్లా సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఉదయ్ కుమార్ పాల్గొన్ని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 220 ఫిర్యాదులు అందగా అందులో 180 ఫిర్యాదులు ధరణికి సంబంధించినవి కాగా 40 ఫిర్యాదులు వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల జిల్లా అధికారులకు సంబంధించి ముందస్తు పర్యటనల డైరీ వివరాలు ఎంత మంది సమర్పించారు? ఇంకా సమర్పించాల్సిన వారి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధికారుల అడ్వాన్స్ టూర్ డైరీలతో పాటు టూర్ డైరీ లను సమర్పించాలని అందరు అధికారులను కలెక్టరు ఆదేశించారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ని కార్యాలయాలను సందర్శించి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించేలా చూడాల్సి ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ సమర్థవంతంగా అందేలా చూడాలన్నారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసేలా క్షేత్రస్థాయి పర్యటనలు ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లా అధికారులకు అప్పజెప్పిన 59 జీవో కు సంబంధించిన దరఖాస్తుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారం రోజుల్లోనే నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల వారీగా అధికారులు పరిశీలించి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పిడి డీఆర్డిఏ నర్సింగ్ రావు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు,డిటి బాల్ రాజ్,కలెక్టర్ పియస్ ఖాజామైనోదిన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానంతో అమీ-తుమీ తేల్చుకునేందుకు సిద్ధమయిన కడియం -తాటికొండ

**జనగామ జూలై 10**




స్టేషన్ ఘనపూర్ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. మరోవైపు బీఆర్ఎస్ అధిష్టానానికి పరీక్షగా మారాయి. స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ టికెట్‌పై అధిష్టానంతో అమీతుమీ తేల్చుకునేందుకు కడియం శ్రీహరి- తాటికొండ రాజయ్య సిద్ధమయ్యారు. ఎవరికి టికెట్ ఇచ్చి మరొకరికి ఇవ్వకున్నా ఇబ్బందే. ఇద్దరికీ ఒకే పార్టీ నుంచి టికెట్ ఇవ్వడం సాధ్యం కాదు. మొత్తమ్మీద స్టేషన్ ఘనపూర్ రాజకీయాలు అధిష్టానానికి పరీక్షగా మారాయి. తనపై రాజయ్య చేసిన సంచలన ఆరోపణలను పార్టీ దృష్టికి తీసుకెళ్లేందుకు కడియం ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ పెద్దలను కలిసేందుకు కడియం శ్రీహరి వెళ్లారు. అధిష్టానం పెద్దల సూచనల తర్వాతే కడియం స్పందించే అవకాశం ఉంది. వచ్చే ఎన్నికల్లో పోటీకి ఇద్దరు నేతలూ సిద్ధమవుతున్నారు. అధిష్టానం చూపు ఎవరివైపు అనే దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. దమ్ముంటే కడియం శ్రీహరి తనతో చర్చకు రావాలని రాజయ్య సవాల్ విసురుతున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జగిత్యాల**




గత కొన్ని నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు సూతారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, ఏఐటీయుసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు సూతారి రాములు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మధ్యాన్న భోజన కార్మికులు కోడిగుడ్డు బిల్లులు, మెస్ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏఐటీయుసి ఆధ్వర్యంలో గతంలో చేసిన పోరాటాల ఫలితంగా ఫిబ్రవరి 15 న వేతనాలను పెంచుతూ జీవో 8 జారీ అయినా నేటికి వేతనాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ డైరెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, విద్యాశాఖ మంత్రికి, జిల్లా కలెక్టర్ కు, డీఈవోలకు వినతిపత్రాలు ఇచ్చిన ఎలాంటి ఫలితం లేదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వంటలు బంద్ చేసి ఈ రోజు నుంచి సమ్మె బాట పడుతున్నామని సూతారి రాములు హెచ్చరించారు. అలాగే వంట కార్మికుల తొలగింపులను వెంటనే ఆపాలని, కార్మికుల గుర్తింపు కార్డులు, నియామక పత్రాలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల నెత్తిన కొత్త మెనూ పెట్టిందని 8 గంటలకు రాగి జావాతో పని మొదలెట్టి ఇంటికి వెళ్లే సరికి రాత్రి 8 అవుతుందని అప్పుడు పార్ట్ టైమ్ వర్కర్ల్ ఎలా అవుతారని సూతారి ప్రశ్నించారు. కేరళ ప్రభుత్వం తరహాలోనే కనీస వేతనం రోజుకు 6 వందలు అందించాలని రాములు కోరారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్, యూనియన్ జిల్లా కన్వీనర్ చెన్నవేని దశరథం, కో కన్వీనర్ హనుమంతు, కార్మిక సంఘ నేతలు కొంక భాగ్య, సంఘం పద్మ, ఎండి రజియా, అక్కవా, సఫియా బేగం, లక్ష్మి, నర్సు, విజయ, గంగు, కూర గంటి శ్రీనివాస్, అందే వంశీకృష్ణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆధునిక వసతులతో ప్రభుత్వ వైద్య వ్యవస్థ బలోపేతం

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**జయశంకర్ భూపాలపల్లి, జూలై -10**

జిల్లాలో ఆధునిక వసతులతో ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్టణ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ నూతన భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూపాల్ పల్లి జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా వైద్య వ్యవస్థలో అన్ని రకాల వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన వైద్య కళాశాల పనులు చివరి దశలో ఉన్నాయని త్వరలో వైద్య కళాశాల ప్రారంభమవుతుందని, దానికి అవసరమైన అన్ని అనుమతులు సాధించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వైద్య వ్యవస్థలో భూపాలపల్లి లో వైద్య కళాశాల తో పాటు ఆధునిక ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నామని, 100 పడకల ఆసుపత్రి నిర్మించామని, ఆసుపత్రిలో ఐసియు కేంద్రాలు, క్రిటికల్ బెడ్ యూనిట్లు, డయాగ్నస్టిక్ హబ్ మొదలగు ఆధునిక వసతులు కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు, 90 ఆరోగ్య కేంద్రం ఉపకేంద్ర భవనాలను ప్రభుత్వం మంజూరు చేసిందని దానికి అవసరమైన నిధులను సైతం కేటాయించిందని దురదత్తిన వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కలెక్టర్ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం ద్వారా మరింత విస్తృతంగా ప్రజలకు సేవలు అందుతాయని, ఆపద సమయాల్లో రక్తం చాలా కీలకమవుతుందని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడానికి ముందుకు రావాలని, ఎటువంటి అపోహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని రక్తదానం ఆరోగ్యానికి చాలా మంచిదని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ ఆపద సమయంలో రక్తం మనిషి ప్రాణం కాపాడడంలో కీలకపాత్ర వహిస్తుందని, సమయానికి రక్తం అందుబాటులో ఉంటే మనిషి ప్రాణాలు కాపాడే అవకాశాలు అధికంగా ఉంటాయని, రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేయడంతో సమానమని ఎమ్మెల్యే అన్నారు. మనం రక్తదానం చేసిన తర్వాత ఒకరోజులో మళ్ళీ రక్తం మన శరీరంలో ఉత్పత్తి అవుతుందని, ఆరోగ్యకరమైన వ్యక్తి ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని , రక్తదానం చేయడం వల్ల ఎలాంటి నష్టం జరగదని ఎమ్మెల్యే తెలిపారు. రక్తదానం పై ఉన్న అపోహాలు తొలగించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమాజానికి విస్తృతంగా సేవలు అందిస్తుందని, ఆపద సమయంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తు ప్రజలకు సేవలు అందిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. భూపాల్ పల్లిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణానికి ప్రభుత్వం భూ కేటాయింపు చేసిందని, త్వరితగతిన సొసైటీ భవన నిర్మాణం పూర్తవ్వాలని ఎమ్మెల్యే తెలిపారు .భూపాల్ పల్లిలో వైద్య కళాశాల వస్తుందని ఎవరు ఊహించలేదని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో వైద్య కళాశాల ఏర్పాటుతో పాటు ప్రజలకు ఉచితంగా సేవలు అందించేందుకు అన్ని విభాగాల ప్రత్యేక వైద్యులు మన జిల్లాలో అందుబాటులో ఉన్నారని, వరంగల్ లో అందే వైద్య సేవలు, హైదరాబాదు స్థాయి వైద్య సేవలు భూపాల్ పల్లిలో అందుబాటులో ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సురేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి వెంకట్రాణి సిద్దు, కౌన్సిలర్లు ఇతర ప్రజా ప్రతినిధులు రెడ్ క్రాస్ సభ్యులు , వైద్యులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గతేడాది నాకు మాట ఇచ్చి ఎందుకు మరిచిపోయారు

**పచ్చి కుండపై నిలబడి భవిష్యవాణి చెప్పిన మాతంగి స్వర్ణలత**

**హైదరాబాద్ జూలై 10**



సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి లష్కర్ బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదురు చూసే రంగం కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత పచ్చి కుండపై నిలబడి భవిష్యవాణి చెప్పారు. "ఈ ఏడాది పూజలను ఎలాంటి లోపం లేకుండా సంతోషంగా అందుకున్నాను. గతేడాది నాకు మాట ఇచ్చి ఎందుకు మరిచిపోయారు. కావాల్సినంత బలాన్ని ఇచ్చాను, మీతోనే నేను ఉంటాను. వర్షాలు వస్తాయి కానీ కొంచం ఒడిదుడుకు అవుతుంది. అగ్నిప్రమాదాలు కూడా జరుగుతూనే ఉంటాయి. భయపడాల్సిన అవసరం లేదు. నా వద్దకు వచ్చిన ప్రజలను సుఖసంతోషాలతో చూసుకునే భారాన్ని మోస్తాను. ఐదు వారాల పాటు నాకు సాక పెట్టాలి. నైవేద్యం, టెంకాయ కొట్టాలి. ప్రతీ గడపను కాపాడే బాధ్యత నాదే. ఏది బయట పెట్టాలో ఏది పెట్టకూడదో నాకు మాత్రమే తెలుసు. ఇవన్నీ కడుపులో దాచుకొనేది నేనే.. తప్పనిసరిగా నాలోనే దాచుకొని ఉంటాను.. మీరు చేసే పూజలు అందుకుంటాను.. వచ్చే ఏడాది అన్ని పూజలు జరిపించండి.." అంటూ స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. మరోవైపు రంగం కార్యక్రమం చూసి భవిష్యవాణిని వినేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రంగం కార్యక్రమం కోసం ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గత ఏడాది ప్రభుత్వంపై, అధికారులపై అమ్మవారు కన్నెర్ర చేసిన విషయం తెలిసిందే. తన నిధులు కాజేస్తున్నారంటూ అమ్మ ఆగ్రహం వ్యక్తం చేసింది. మాతంగి స్వర్ణలత భవిష్యవాణి అనంతరం ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని అంబారీపై ఊరేగించనున్నారు. ఆ తరువాత పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకర్షణీయంగా నిలవనున్నాయి. సాయంత్రం పోటెళ్ళతో పలహారం బండ్లు...ఊరేగింపు జరుగనుంది.

# ప్రతీ ఇంటిని పర్యవేక్షణ అధికారులు సందర్శించి చేపట్టిన పనుల వివరాలను నిర్ణీత ఫారాలలో సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల**

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 కు సంబంధించిన గ్రామాలలోని ప్రతీ ఇంటిని పర్యవేక్షణ అధికారులు, ప్రత్యేక అధికారులు సందర్శించి చేపట్టిన పనుల వివరాలను నిర్ణీత ఫారాలలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. సోమవారం రోజున సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ప్రజావాణి అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కార్యక్రమం కింద జిల్లాలో గుర్తించబడిన 15 గ్రామాలలో జరిగిన విలేజ్ సెల్ఫ్ అసెస్ మెంట్ పరిశీలన క్షేత్ర స్థాయి పరిశీలన ప్రత్యేక అధికారులు నిర్వహించాలన్నారు. ప్రతీ ఇంటిలో పిట్స్ కలిగిన మరుగుదొడ్డి కలిపి ఉండాలని, చేతులు సబ్బుతో శుభ్రపరుచుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, సెప్టిక్ ట్యాంక్ మరుగుదొడ్డి పనికిరాని నీటి కొరకు ఇంకుడు గుంత నిర్మించుకోవాలని, తడిపొడి వ్యర్థాలను వేరు వేరుగా విభజించి గ్రామ పంచాయతి ట్రాక్టర్ కు సురక్షితంగా అప్పగించాలని అన్నారు. పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలకు, పురుషులకు వేరు వేరుగా మరుగుదొడ్డి నిర్మించాలని, ఆయా కార్యాలయాల్లో తడి పొడి చెత్తను విడిగా సేకరించాలని, ఆయా కార్యాలయాల నుండి వెలువడే మురికి నీటి కొరకు ఇంకుడు గుంత కాని, కిచెన్ గార్డెన్ పెంచుటకు ఉపయోగించాలని అన్నారు. ప్రతీ ఇంటి నుండి సేకరించిన వ్యర్థాలను రోజూ వారి కంపోస్ట్ షెడ్డుకు తరలించాలని, రోజూ వారి కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని, సేకరించిన వ్యర్థాలను అమ్మడం, వినియోగం వంటి వివరాలు నమోదు చేయాలని, ఇలాంటి రూపొందించిన వివరాలను తనిఖీ అధికారులు రేపటి నుండి తప్పనిసరిగా కేటాయించబడిన గ్రామాలలో పర్యటించి పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద మాట్లాడుతూ మంగళ వారం నుండి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ పరిశీలనలో ప్రత్యేక అధికారులు ఇంటింటిని పరిశీలించాలని అన్నారు. ప్రతీ అధికారి 20 ఇండ్లను తప్పని సరిగా పరిశీలన చేసి ఇంకుడు గుంత లేదా, కిచెన్ గార్డెన్, మరుగుదొడ్డి, రెండు చెత్త బుట్టలు పరిశీలించాలని అన్నారు. గ్రామాలలో నడకతో పారిశుధ్యం, రోడ్ల పరిస్థితి, మురికి కాల్వల పరిశుభ్రత, ఇంకుడు గుంతలు, కంపోస్ట్ షెడ్డు తదితర వాటిని పరిశీలించాలని అన్నారు. అంతకుముందు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ పరిశీలనకు కేంద్ర ప్రభుత్వ పరిశీలన అధికారులు జిల్లాల్లోని గుర్తించబడిన గ్రామాలలో తనిఖీలు చేయనున్నారని, ఆయా గ్రామాలలో ఈ కార్యక్రమం కింద చేపడుతున్న పనులను మండల ప్రత్యేక అధికారులు పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జిల్లా పంచాయతి అధికారి దేవరాజ్, మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సాయిబాబా, జిల్లా పౌర సంబంధాల అధికారి భీమ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

మంగళవారం 11 జులై 2023

# పని చేయని మహిళా కమిషన్-టీడీపీ

**నరసాపురం**

మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ విజయవాడలో భారతి రెడ్డి పై సోషల్ మీడియాలో వచ్చిన పోస్ట్ గురించి సమావేశాన్ని ఏర్పాటు చేయడంపై నర్సాపురం మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి స్పందిస్తూ పట్టణ తెలుగుదేశం కార్యాలయంలో మీడియా మాట్లాడుతూ మహిళా కమిషన్ అంటే మహిళల పరిరక్షణ.మహిళల హక్కుల కోసం. మహిళల బాగోగుల కోసం.మహిళల రక్షణ కోసం ఉన్న మహిళా కమిషన్ ఎక్కడైనా మహిళలు కు న్యాయం చేయడానికి కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల మహిళల కు ఎక్కడైనా అన్యాయం జరిగితే వారికి న్యాయం చేయడం కోసం మహిళా కమిషన్ ముందు ఉండాలి తప్ప భారతి రెడ్డి పై సోషల్ మీడియాలో వచ్చిన పోస్ట్ కోసం విజయవాడలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గడచిన నాలుగున్నర ఏళ్లలో ఒక ఆంధ్రప్రదేశ్లో 52,587 నేరాలు మహిళలపై జరిగాయని. 2021లో ఎస్సీ, ఎస్టీ లపై 223 అత్యాచారాలు జరిగితే మహిళా కమిషన్ ఏమి చేస్తుందని ప్రశ్నించారు. సదస్సులు సమావేశాలకు కాకుండా మహిళల కోసం మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం తెలుగుదేశం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్కే ముఖ్యమంత్రి

**హైదరాబాద్ జూలై 10**




వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తానా సభల్లో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో దళితులు, గిరిజనులకు పెద్ద పీట వేస్తామన్నారు. అవసరమైతే సీతక్కను ముఖ్యమంత్రిని చేస్తామని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే దళితులు, గిరిజనులకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని రేవంత్‌ను ఎన్నారైలు కోరారు. దీనికి సమాధానంగా రేవంత్.. అవసరమైతే సీతక్కను సీఎం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన, ఎస్సీ, ఎస్టీల పక్షాన నిలుస్తుందన్నారు. దళితుడైన మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిని చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చేసి దళితులు, గిరిజనులకు అనుకూలం గా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ముఖ్యమంత్రులు కావొచ్చన్నారు. పని చేసే వారికి గౌరవం కచ్చితంగా దక్కుతుం దన్నారు. కాంగ్రెస్ పార్టీలో పైరవీలు చేసుకోవా ల్సిన అవసరం లేదని రేవంత్ అన్నారు.

# పవన్ ఫోటోల దగ్ధం

**విజయవాడ**

వాలంటీర్ల వ్యవస్థను వైసిపి తమకు అనుకూలంగా వినియోగించు కుంటుందని ఆరోపిస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో ఏలూరు లో చేసిన వ్యాఖ్యలపై వాలంటీర్లు భగ్గుమన్నారు. ఇందుకు నిరసనగా విజయవాడలో వాలంటీర్లు సోమవారం నాడు నిరసన చేపట్టారు. పవన్ కళ్యాణ్ ఫోటోలను చెప్పులతో కొట్టిన వాలంటీర్లు ఆ తర్వాత ఫోటోలను దగ్ధం చేశారు. పవన్ వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్. విజయవాడ మే యర్ రాయన భాగ్యలక్ష్మి పవన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు మేలు చేసే వ్యవస్థ పై ఆరోపణలు చేసిన పవన్ కు సిగ్గు శరం లేదని అన్నారు

# అధికారి సంతకం ఫోర్జరీ

### కోటి 40లక్షలు డ్రా

**నెల్లూరు**

తన పే అధికారి సంతకం ఫోర్జరీ చేసి కోటి 40లక్షలు ఒక హోమ్ గార్డు డ్రా చేశాడు. నెల్లూరు పోలీస్ కార్యాలయం లో జరిగిన ఈ మోసానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలీస్ కార్యాలయం లోని బి సెక్షన్ లో ఉత్పన్ నాగరాజు హోం గార్డ్ గా పనిచేసేవాడు. ఆ విభాగం లోని అధికారులతో నమ్మకంగా ఉంటూ పోలీస్ అధికారులకు అందజేసే చెక్కుల్లో కొన్ని తన పేరున రాయించుకునే వాడు. ఈ మాదిరిగా 1.40కోట్లు డ్రా చేశాడు. పదవి విరమణ ఒకరికి ఇచ్చిన చెక్కు బౌన్స్ కావడంతో మోసం వెలుగు చూసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి హోం గార్డ్ నీ అరెస్టు చేసిన పోలీసులు అతని ఖాతా నుంచి కోటి 36లక్షలు రికవరీ చేశారు.

# రోడ్డు ప్రమాదాల్లోమహిళ మృతి..పలువురికి గాయాలు

**అన్నమయ్య**

అన్నమయ్య జిల్లా లో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒక మహిళ మృతి చెందిది. పలువురికి గాయాలయ్యాయి. చౌడేపల్లి నుండి గుర్రంకొండకు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో ఒక మహిళ మృతి చెందింది. బాధితుల కథనం మేరకు. చౌడేపల్లి మండలం మడంవారిపల్లికి చెందిన మునిగంగులప్ప పక్క గ్రామానికి చెందిన అమారవతిని తీసుకొని గుర్రంకొండకు వెళ్తుండగా ఈడిగపల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అమారవతి మృతి చెందగా స్కూటరిస్టుకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ప్రమాదంలో మదనపల్లి మండలం బోయకొండ రోడ్డులో ఆర్టీసీ బస్సును లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో పోతబోలుకు చెందిన స్రవంతి అనే బాలిక ఒక కన్ను కోల్పోగా, దీపక్ కుమార్ అనే యువకుడు పరిస్థితి విషమంగా ఉంది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు రెఫర్ చేశారు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆక్రమణలపై హెచ్ఎండిఏ వేటు

**వీరన్నగుట్ట ప్రాంతంలో 600 గజాల**

**స్థలం పరిరక్షణ**

**వెంటనే బౌండ్రి ఏర్పాట్లు చేసిన**

**హెచ్ఎండిఏ**

**హైదరాబాద్**

విలువైన దాదాపు 600 గజాల ప్రభుత్వ స్థలం ఆక్రమణ అంశం దృష్టికి వచ్చిన వెంటనే హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ(హెచ్ఎండిఏ) రంగంలోకి దిగి పరిరక్షించింది.రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, బాగ్ హయత్ నగర్ రెవెన్యూ గ్రామం పరిధిలోని వీరన్నగుట్ట రామలింగేశ్వం స్వామి ఆలయం ప్రాంతంలో సర్వేనెంబర్ 195/1 లోగల 10 ఎకరాల 11 గుంటల ప్రభుత్వ భూమిని పరిరక్షణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండిఏకు అప్పగించింది. ఈ ప్రాంతంలో కొందరు వ్యక్తులు తాము కొనుగోలు చేసిన ప్లాట్ విస్తీర్ణానికి మించి హెచ్ఎండిఏ ఆధీనంలో ఉన్న స్థలాన్ని కూడా తమ స్వాధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు చేశారు. హెచ్ఎండిఏ సైట్ ఆఫీసర్ ఈ విషయాన్ని గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. హెచ్ఎండిఏ ఎస్టేట్ ఆఫీసర్ కిషన్ రావు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 7 గంటలకు హయత్ నగర్ ఎమ్మార్వో వివి శర్మ, హెచ్ఎండిఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగన్మోహన్ రావు, సైట్ ఆఫీసర్ పి. రాఘవేంద్రరావు, హెచ్ఎండిఏ ఎన్ ఫోర్స్ మెంట్ యంత్రాంగం, సర్వేయర్లు సంయుక్తంగా హద్దులను నిర్ధారించి, ఆక్రమణ లను తొలగించి సరిహద్దు(బౌండ్రి)లను ఏర్పాటు చేశారు.

# బావిలో దూకి ఓవ్యక్తి ఆత్మహత్య

**కోరుట్ల**

మద్యానికి బానిసై, భార్యతో గొడవపడి తీవ్ర మనస్థాపానికి గురై బావిలో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది..కోరుట్ల ఎస్సై ఈ. కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన రేవెల్లి నరేష్ అనే వ్యక్తి తాగుడుకు బానిసయ్యాడు.. దీంతో ఇంట్లో తరచూ గొడవలు జరుగుతూనే ఉండేవి,ఈ క్రమంలో ఆదివారం రాత్రి సైతం ఇంట్లో గొడవ జరగడంతో తీవ్ర మనస్తాపం చెందిన నరేష్ సోమవారం ఉదయం ఇంటికి సమీపంలో ఉన్న అల్లామియా గుట్ట వద్దగల బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు..మృతుడికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# “నేను కొట్టినట్లు చేస్తా..నువ్వు ఏడ్చినట్లు చెయ్యి”

**కేసీఆర్ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తీరు**

**పై పొంగులేటి సెటైర్**

**హైదరాబాద్ జూలై 10**



వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా ఊహాగానాలు వెలువడుతున్న నేపథ్యంలో హస్తం పార్టీ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. షర్మిల చేరికకు సంబంధించి పార్టీలో పెద్దవాళ్ళు ఉన్నారని, ఈ వ్యవహారాన్ని వాళ్లే చూసుకుంటారని తేల్చిచెప్పారు. ఏపీ వెళ్లి సీఎంవో అధికారులను మాత్రమే కలిశానని, సీఎం జగన్‌ను తాను కలవలేదని వివరణ ఇచ్చారు. తన సంస్థకు చెందిన కాంట్రాక్ట్ సంబంధించిన అంశాలు అధికారులతో చర్చించానన్నారు. షర్మిల టాపిక్ ఏమాత్రం చర్చించలేదని, వైఎస్ఆర్సీపీ పార్టీని తెలంగాణలో జగన్ వద్దనుకున్నారన్నారని వెల్లడించారు. సోమవారం సీఎల్పీ నేత భట్టి నివాసానికి వెళ్లిన పొంగులేటి ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తమ జిల్లా నేత భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలవాలని వచ్చామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లాకు సంబంధించిన రాజకీయాలపై భట్టితో చర్చించామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలనను బంగాళాఖాతంలో కలపడంపై చర్చించామన్నారు. కేసీఆర్ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తీరు “నేను కొట్టినట్లు చేస్తా.. నువ్వు ఏడ్చినట్లు చెయ్యి” అన్నట్లుగా ఉందంటూ సెటైర్ విసిరారు. రాష్ట్రంలో ఇప్పుడు రెండే వర్గాలు ఉన్నాయని.. అవి ఒకటి ప్రభుత్వ అనుకూల వర్గం, రెండు వ్యతిరేక వర్గం అని చెప్పుకొచ్చారు. ప్రజలు ఈసారి కేసీఆర్‌ను ఇంటికి పంపాలని బలంగా డిసైడ్ అయి ఉన్నారన్నారు.

# సిటిజెన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమం ను విజయవంతం చేయండి

**కర్నూలు జూలై 10**

సిటిజెన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమం ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ ద్వారా “స్వచ్ఛ సర్వేక్షన్ సిటిజన్స్ ఫీడ్ బ్యాక్” కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన,జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య , నగరపాలక కమిషనర్ భార్గవ్ తేజ లతో కలిసి ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ “సిటిజెన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమం” జూలై 1 నుండి ప్రారంభం అయిందని స్వచ్ఛ సర్వెక్షన్ లో భాగంగా కర్నూలు నగరం కు 2021, 2022 సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా 2వ స్థాయి కి చేరి, మంచి ప్రగతి సాధించిందని గుర్తించగలరు. ఈ పర్యాయం కూడా మీ సానుకూల స్పందనతో కర్నూలు నగరం రాష్ట్ర మరియు దేశము లో మంచి స్థానం సాధించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. నగరపాలక కమిషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రతీ ఏడాది నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వెక్షన్ లో భాగంగా 2023 సంవత్సరానికి గాను ప్రజలు వారిఅమూల్యమైన అభిప్రాయాన్ని తెలిపేందుకు “సిటిజెన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమం” జూలై 1 నుండి ప్రారంభం అయింది అన్నారు, 2021, 2022 సంవత్సరాలలో నగర ప్రజల సహకారంతో కర్నూలు దేశ వ్యాప్తంగా 179 నుండి 55వ స్థాయి, రాష్ట్ర వ్యాప్తంగా 2వ స్థాయి కి చేరి, మంచి ప్రగతి సాధించిందని గుర్తించగలరు.ఈ సారి కూడా మీ సానుకూల స్పందనతో కర్నూలు నగరం మంచి స్థానం సాధించేందుకు సహకరించాలని మంచి ర్యాంకు సాధింపు వలన పారిశుధ్య కార్మికులకు విలువ కట్టలేని ప్రోత్సాహకాలు అందించిన వారు అవుతారని అని అన్నారు.

# లిఫ్టులో ఓ వ్యక్తి మృతి

**కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పంచముఖి హనుమాన్ కాలనీలో సందీప్ ఎలక్ట్రానిక్ షాప్ యజమాని నూతనంగా నిర్మిస్తున్న ఇంటివద్ద అనుమానాస్పద స్థితిలో లిఫ్టులో పడి లింగంపల్లి దత్తాద్రి అనే వ్యక్తి మృతి చెందాడు. నూతనంగా నిర్మాణం చేపట్టిన భవనంలోని లిఫ్ట్ గదిలో దత్తాద్రి మృతదేహం లభించింది. హత్యనా, ఆత్మహత్యనా, ఏదయినా ఘర్షణ జరిగిందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ టౌన్ సిఐ నరేష్ తెలిపారు

# మాజీ ఎమ్మెల్యే నిరసన ప్రదర్శన

**నరసాపురం**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నరసాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఎంపీ నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగకుండా అడ్డుకుంటున్నాడని నినాదాలు చేస్తూ పట్టణంలోని వీధుల్లో నిరసన ప్రదర్శన చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# సిటీ ఎమ్మెల్యే ,నగర్ కమిషనర్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడతాం

**నెల్లూరు**

నెల్లూరు నగరంలోని స్థానిక 38వ డివిజన్ టేక్కేమిట్ట ప్రాంతంలో ఉన్న నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన జీవనాధారమైన బొంకును తొలగించిన నెల్లూరు సిటీ ఎమ్మెల్యే నగర కమిషనర్ల నిరంకుశ పాలనకు చరమగీతం పడతావని టిడిపి మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మరియు 8వ క్లస్టర్ ఇంచార్జ్ షేక్ అల్లాబక్షు పేర్కొన్నారు. స్థానిక మినీ బైపాస్ రోడ్డు వనంతో సెంటర్లో ఉన్న ఈఎస్ఆర్ గెస్ట్ ఇన్ లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38వ డివిజన్ టేక్కేమిటలో సుమారు 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న సయ్యద్ గౌస్ బాషా ఆ ప్రాంతంలో జీవనాధారం అయిన బంకును ఏర్పాటు ఏర్పాటు చేసుకొని పాల వ్యాపారం టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో గౌస్ బాషా అతని కుటుంబ సభ్యులు టిడిపికి అనుకూలంగా ఉంటున్నారని నెపంతో నగర ఎమ్మెల్యే సిటీ కమిషనర్ వారి జీవనాధారమైన బంకును ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండానే తొలగించడం జరిగిందని ఆరోపించారు. అదే ప్రాంతంలో కాలువ కట్టపై మరో 10 బంకులు ఉన్నప్పటికీ టిడిపి తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అల్లాబక్ష కుటుంబంపై కక్ష సాధింపులకు పాల్పడ్డారని విమర్శించారు. గౌస్ బాష ఆయన కుటుంబ సభ్యులు ఆ ప్రాంతంలో 2004 నుండి వ్యాపారం చేసుకుంటూ 2010లో పట్టా కూడా పొందారని తెలిపారు. రాజకీయ నాయకులకు అండగా నిలుస్తూ నిరుపేద కుటుంబాలకు అన్యాయం చేస్తున్న కమిషనర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకునేందుకు తాము హ్యూమన్ రైట్స్ కు వెళ్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా బాధితులు షేక్ హౌస్ బాషా మాట్లాడుతూ స్థానిక 32వ డివిజన్ నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ గతాన్ని మర్చిపోవడం తగదని హెచ్చరించారు. గత 20 సంవత్సరాలుగా తాము వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బొంకును తొలగించడంలో సిటీ ఎమ్మెల్యే పాత్ర ముఖ్యంగా ఉందని ఆరోపించారు. ఇటీవల జరిగిన లోకేష్ యువ గళం పాదయాత్రలో తాను పాల్గొనడాన్ని ఎమ్మెల్యే అనిల్ జీర్ణించుకోలేక ఈ చర్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. రానున్న 2024లో ఎమ్మెల్యే అనిల్ కు రాజకీయ భూస్థాపితం తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా అల్లాబక్షు తిరిగి తమ వ్యాపారం చేసుకొని జీవనం సాగించేందుకు బాధితులు అల్లా బక్షు కుటుంబానికి తన వంతు బాధ్యతగా 40 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు చిట్టేటి సురేంద్ర మరియు గౌస్ బాష కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో రోడ్డు ప్రమాదాలు నియంత్రించండి

**కర్నూలు**




రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన చేసేలా చర్యలు చేపట్టాలని, జరిమానాల కంటే అవగాహన కల్పించడం ముఖ్యమని జిల్లా పోలీసు యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ తెలిపారు.గత 6 నెలలుగా ( జనవరి నెల నుండి జూన్ నెల వరకు) జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై పోలీసులు తీసుకున్న చర్యల వివరాలను ఆయన విడుదల చేశారు .

ఇందులో ప్రధానంగా వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సులు లేని వారిపై 3,506 కేసులు, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 37,483 కేసులు, మైనర్ల పై 303 కేసులను నమోదు చెసామని తెలిపారు.? ఒన్ వే లో రాంగ్ రూట్ వెళ్ళిన వారిపై 1,393 కేసులు, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడిపిన వారి పై 1,716 కేసులు,జంపింగ్ సిగ్నల్స్ చేసిన వారి పై 58 కేసులు నమోదయ్యాయని తెలిపారు.అలాగే ఏలాంటి రికార్డులు పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారి పై 64,926 కేసులు,? సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు , జీపులు , తదితర వాహన చోదకుల పై 4,127 కేసులు.,? అతి వేగంతో వెళ్లి న వాహనాల పై 12,214 కేసులను నమోదు చేశామని తెలిపారు.వీటితో పాటుఓవర్ లోడ్ తో వెళ్ళిన వాహనాల పై మోటారు వాహనాల చట్టం కింద 1,819 కేసులను, త్రిబుల్ రైడింగ్ పై 6,612 కేసులను, రాంగ్ పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాల పై 4,230 కేసులను, రాంగ్ పార్కింగ్ చేసిన త్రీ వీలర్ మరియు ఫోర్ వీలర్ వాహనాల పై 3,602 కేసులను, నంబర్ ప్లేట్ లేని వాహనాల పై 2,536 కేసులను,డ్రంకెన్ డ్రైవ్ పై 819 కేసులు నమోదు చేశామని తెలిపారు.జిల్లాలో మొత్తం 5 లక్షల 59 వేల ఈ చలనాలు పెండింగ్ లో ఉన్నాయని, ఇందులో( జనవరి నుండి జూన్ వరకు) 1, 55, 947 ఈ చలనాలను (రూ. 3 కోట్ల 6 లక్షల 4 వేల 445 రూపాయలను) రికవరీ చేశామన్నారు. కాగారోడ్డు ప్రమాదాలు జరిగినా , రహదారులపై ఇబ్బందికరంగా వాహనాలు నిలిపినా వెంటనే డయల్ 100 కు సమాచారం చేరవేయాలని జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ విజ్ఞప్తి చేశారు.

# రోడ్డుపై అయిల్ ప్రవాహం

**హైదరాబాద్**

మలక్ పేట చౌరస్తా నల్గొండ క్రాస్ రోడ్డులో ప్రధాన రహదారి పై పొంగి పొర్లుతున్న డ్రైనేజీ నీటిలో ఆయిల్ ఉండటంతో వందలాది వాహనదారులు అదుపు తప్పి కింద పడి పోతున్నారు. సోహల్ హోటల్ వద్ద నుంచి మురుగు నీరు పారుతుండటంతో చంచల్ గూడ నుంచి చాదర్ ఘాట్ వెళ్లే దారిలో బైకులు అదుపు తప్పి పడి పోయారు. పలువురికి వాహనదారులకు గాయాలయ్యాయి. చివరికి ట్రాఫిక్ పోలీసులు ఆ దారి ని బంద్ చేశారు.దింతో వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారు.

# పవిత్రోత్సవాల బుక్ లెట్ ఆవిష్కరణ

**తిరుపతి**

తిరుపతి శ్రీ కోదండరామస్వామి ఆలయ పవిత్రోత్సవాల బుక్ లెట్ ను ఈవో ఏవి. ధర్మారెడ్డి సోమవారం టీటీడీ పరిపాలన భవనంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. పవిత్రోత్సవాలకు జూలై 12 వ తేదీ సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది. జూలై 13వ తేదీ ఉదయం యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం నిర్వహిస్తారు. జూలై 14వ తేదీ పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూలై 15వ తేదీ యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగుస్తాయి.

# బ్లడ్ అండ్ చాక్లెట్ ఆడియో విడుదల



లెజండరీ డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్స్ అయిన ఎస్ పిక్చర్స్ పతాకంపై రూపొందిన ప్రేమిస్తే, వైశాలి, షాపింగ్ మాల్ లాంటి చిత్రాలన్నీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అదే పంథాలో డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్ లో మొదటి సారి సస్పెన్స్ థ్రిల్లర్ గా బ్లడ్ అండ్ చాక్లెట్ చిత్రాన్ని నిర్మించారు. షాపింగ్ మాల్, ఏకవీర తదితర సెన్సిబుల్ చిత్రాలను రూపొందించి, జాతీయ అవార్డు కూడా సొంతం చేసుకున్న వసంతబాలన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఖైదీ, మాస్టర్, విక్రమ్ లాంటి చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన అర్జున్ దాస్ హీరోగా, దుశారా విజయన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ఆడియోను డైరెక్టర్ శంకర్ చేతుల మీదుగా విడుదల చేశారు. జి.వి. ప్రకాశ్ కుమార్ అందించిన సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ 'వసంతబాలన్ సెన్సిటివ్ సబ్జెక్ట్ లను డీల్ చేస్తు వుంటారు. ఈ సినిమా చూడగానే నాకు చాలా బాగా నచ్చింది. ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది. వసంతబాలన్ సెన్సిటివ్ కథాంశాన్ని టచ్ చేస్తూ, ఒక వైపు లవ్ మరో వైపు. సస్పెన్స్ కు రెండింటికి సమ న్యాయం చేస్తూ అద్భుతంగా రూపొందించారు' అని అన్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో జూలై 21న విడుదలకానుంది. తెలుగులో ఎస్.ఆర్ డి.ఎస్ సంస్థ చిత్రాన్ని విడుదల చేయనుంది.. ప్రముఖ సంగీత దర్శకుడు జీ.వి. ప్రకాష్ నాలుగు అద్భుతమైన పాటలు అందించారు. ఆయన అందించిన నేపథ్య సంగీతం సినిమాకు హైలైట్ గా నిలుస్తుందని దర్శకుడు వసంతబాలన్ చెప్పారు. ఇంకా ఈ చిత్రంలో వనితా విజయ్ కుమార్, అర్జున్ చిదంబరం, సురేష్ చక్రవర్తి తదితరులు నటించారు.

# జులై 21న జిలేబి విడుదల



నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి, మన్మధుడు లాంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలని అందించిన మోస్ట్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ కె. విజయభాస్కర్ చాలా విరామం తర్వాత చేస్తున్న యూత్ ఫుల్ ఫన్ అండ్ థ్రిల్లర్ ఎంటర్ టైనర్ 'జిలేబి'. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్కే ఆర్ట్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో శివాని రాజశేఖర్ కథానాయికగా నటిస్తోంది. నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. జిలేబి హిలేరియస్ థ్రిల్లింగ్ ఎంటర్ టైనర్ అని టీజర్ భరోసా ఇచ్చింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. జులై 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్ లో శ్రీకమల్, శివాని దేన్నో చాటుగా చూడటం ఇంట్రస్టింగా వుంది. పోస్టర్ లో పెద్ద ముక్కు పుడక ధరించిన ఒక అమ్మాయి పెయిటింగ్ కూడా గమనించవచ్చు. ఈ చిత్రానికి స్టార్ కంపోజర్ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. సతీష్ ముత్యాల సినిమాటోగ్రఫర్ కాగ, ఎం.ఆర్. వర్మ ఎడిటర్ గా పని చేస్తున్నారు.

# షారూక్ ఖాన్ జవాన్' ప్రివ్యూ



బాలీవుడ్ బాద్‌షా షారూక్ ఖాన్ మోస్ట్ అవెయిటెడ్ మూవీ 'జవాన్'. హై యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ భారీ బడ్జెట్ మూవీ ప్రివ్యూని సోమవారం (జూలై 10) రోజున విడుదల చేశారు. ఈ ప్రివ్యూ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేసేస్తుంది. సమాజంలోని తప్పులన సరిదిద్దడానికి ఓ వ్యక్తి చేసే ఎమోషనల్ జర్నీయే జవాన్ సినిమా అని ప్రివ్యూ చూస్తే అర్థమవుతుంది.


యాక్షన్ ప్యాక్డ్‌గా రూపొందిన జవాన్ మూవీ ప్రివ్యూ సినిమాపై ఉన్న అంచనాలను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లింది. భారీ విజువల్స్‌తో రూపొందుతోన్న ఈ సినిమాలో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తుంది. ప్రేక్షకులకు ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌నిచ్చింది. యాక్షన్, ఎమోషన్స్ పర్‌ఫెక్ట్ కాంబినేషన్‌లో జవాన్ అందరినీ అలరించనుందని ప్రివ్యూలో చూపించారు. ప్రతి ఫ్రేమ్‌లో భారీతనం, గొప్ప విజువల్స్‌ను చూస్తుంటే ప్రేక్షకులు ఊహించిన దాని కంటే ఎక్కువగా సినిమా ఉంటుందనిపిస్తుంది.

జవాన్ ప్రివ్యూని గమనిస్తే కింగ్ ఖాన్ షారూక్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభం అవుతుంది. ప్రతి ఫ్రేమ్ ఎగ్జయిట్‌మెంట్‌ను పెంచుతూ వచ్చింది. మరీ ముఖ్యంగా షారూక్ ఖాన్ డిఫరెంట్ లుక్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా షారూక్ లుక్స్ ఉన్నాయి. షారూక్‌తో పాటు నయన తార, దీపికా పదుకొనె, ప్రియమణి వంటి భారీ తారాగణం.. సినిమాలో భారీ విస్ఫోటన సన్నివేశాలతో రూపొందిన యాక్షన్ సీక్వెన్స్, గ్రాండ్ స్కేల్‌లో తెరకెక్కిన పాటలు ఆకట్టుకుంటున్నాయి. మరీ ముఖ్యంగా 'ఈ మౌనం, ఈ బిడియం...' రెట్రో సాంగ్‌లో షారూ క్ పెర్ఫామెన్స్ మెప్పిస్తోంది.

వరుస హిట్స్‌తో తనదైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు అట్లీ మరోసారి తనదైన మార్క్ చూపించారు. ఈ సినిమాలో తను డైరెక్టర్‌గా నెక్స్ట్ లెవల్ సన్నివేశాలను చిత్రీకరించారని అర్థమవుతుంది. ఇక అనిరుద్ సంగీతం ప్రేక్షకుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుంది. జవాన్‌లో గ్రామీ అవార్డ్స్‌లో నామినేట్‌కాబడ్డ అత్యంత ప్రజాదరణ పొందిన రాజా కుమారి రూపొందించిన 'ది కింగ్ ఖాన్ రాప్' మరింత జోష్‌ను నింపుతుంది. ఇవన్నీ మనం జవాన్ ప్రివ్యూలో చూడొచ్చు.

ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ఇప్పటి వరకు రానీ విధంగా భారీ బడ్జెట్‌తో పాటు భారీ తారాగణం ఈ సినిమాలో ఉంది. షారూక్ ఖాన్‌తో పాటు నయనతార, విజయ్ సేతుపతి, దీపికా పదుకొనె, సాన్యా మల్హోత్రా, ప్రియమణి, గిరిజ ఓక్, సంజిత భట్టాచార్య, లెహ్రా ఖాన్, అలియా ఖురేషి, రిది దోగ్రా, సునీల్ గ్రోవర్, ముఖేష్ చబ్రా తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. నిజమైన పాన్ ఇండియా మూవీగా జవాన్ అలరించటానికి సిద్ధమవుతుంది.

ఈ ఏడాది అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న సినిమాల్లో జవాన్ ఒకటి అని చెప్పటంలో సందేహం లేదు. పోస్టర్స్, టీజర్‌తో ఆసక్తి పెంచుతూ వచ్చిన ఈ సినిమా ప్రివ్యూ ఇప్పుడు అంచనాలను మరింతగా పెంచేసింది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ సమర్పణలో గౌరీ ఖాన్ నిర్మాతగా జవాన్ సినిమాను నిర్మిస్తున్నారు. అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. గౌరవ్ వర్మ సహ నిర్మాత. ప్రపంచ వ్యాప్తంగా 'జవాన్' చిత్రం సెప్టెంబర్ 7న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950